ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★★

Regd A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి: 1 సంచిక: 168 :: సికిందరాబాద్, 21-3-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం, 18	4-00
	(100 అం, 12 నెలలు ,,	8-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంతానానికి విద్యా సౌకర్యాలు

ద్వితీయ వేతన నిర్ణాయక సంఘప్రతిపాదనలకు ఆమోదం

వివిధదేశాలమధ్య సహకారం సాధనలో మరో మైలురాయి

ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థికాభివృద్ధిసంఘం సమావేశాల సమాప్తి

న్యూఢిల్లీ, మార్చి 20

ఐక్యరాజ్యసమితి. ఆసియా దూర ప్రాచ్యదేశాల ఆర్థికాభివృద్ధి సంఘం 17 వ సమావేశాలు నేటితో సమాప్తమైనాయి. మార్చి 8 నుండి ఈ సమావేశాలు జరుగుతున్నాయి.

ఈవేళ ఉదయం జరిగిన ముగింపు సమావేశంలో సారథ్య సంఘం సమర్పించిన నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

1960 లో ఈ సంఘం నిర్వహించిన కార్యక్రమాలు, సమావేశాలలో ఆమోదించిన తీర్మానాలు, ఈ సందర్భంలో సభ్యులు ప్రకటించిన ప్రధాన అభిప్రాయాలు ఈ నివేదికలో ఉన్నాయి.

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థికాభివృద్ధి సంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ యు. న్యూన్, సమావేశాలు ముగిసింతర్వాత ఈవేళ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ సమావేశాలలో జరిగిన కార్యక్రమాలను వివరించారు.

ఆసియానాయకుల మధ్య ప్రాంతీయ సహకారం విషయంలో కుదిరిన ఒప్పందం ఈ సమావేశాలలో సంఘం సాధించిన ప్రధాన విజయం అని ఆయన పేర్కొన్నారు.

వివిధ దేశాలమధ్య సహకార సాధనలో ఈ సమావేశాలు మరొక మైలురాయిగా ఉపయోగపడగలవని ఈ వేళ ముగింపు సమావేశంలో ప్రసంగించిన అనేకమంది ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఆసియా ఆర్థికాభివృద్ధికి సహకరించడానికి పారిశ్రామిక దేశాలు ముందుకు వస్తున్నందుకు అధ్యక్షులు శ్రీ నిత్యానంద కానుంగో కృతజ్ఞతలు తెలుపుతూ, ఆసియా దేశాలు తమకు తాము సహాయం చేసుకోవడం అనేది ప్రధాన సమస్య అని పేర్కొన్నారు.

సారథ్య సంఘం నివేదికను పరిశీలించి, దాన్ని వివిధ కోణాలనుండి వివేచించడంతోపాటు ఈ వేళ ఉదయం సమావేశంలో ప్రసంగించిన సభ్యులు చాలా మంది ప్రతినిధులు సమావేశాలు భిన్నత్వంలో ఏకత్వ లక్ష్యాన్ని ప్రస్తుతించారు.

ఈ సమావేశాలు ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం చరిత్రలో అత్యంత ఫలప్రదమైనవిగా ఉండిపోతాయని పేర్కొన్నారు.

ఆసియా దేశాల సమైక్యత ఏరూపంలో ఉండగలదో తాము స్పష్టంగా చెప్పలేమని సహకారభావం ప్రస్తుతం ఉన్నది. దానికి సమగ్రరూపం రావలసి ఉన్నదని, పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సంఘ నిర్వాహక కార్యదర్శి అభిప్రాయపడ్డారు. ఆసియా అంతటికీ ఒకే మార్కెటు రూపొందుతుందని తాను చెప్పలేనని అయితే వాణిజ్య రంగంలో పరస్పర సహకారం వలె విరుస్తున్నదని ఆయన అన్నారు.

నాగపూర్‌వద్ద విమాన ప్రమాదం

ముగ్గురికి స్వల్పంగా గాయాలు

నాగపూర్, మార్చి 20

అమెరికాలోని ఒక ప్రయివేటు విమాన కంపెనీ సెవన్‌సీస్ ఎయిర్ లైన్సుకు చెందిన స్కైమాస్టర్ అనే విమానం నేడు నాగపూర్‌కు 5 మైళ్ళ దూరంలో బలవంతంగా దిగింది. ఈ విమానం బొంబాయి నుండి బాంకాక్‌కు సరుకులు చేరవేస్తున్నదని సిబ్బందికి చెందిన ఎనిమిదుగురు క్షేమంగా ఉన్నారు. ముగ్గురికి మాత్రం కొద్దిగా గాయాలు తగిలాయి విమానానికి చెందిన ట్రాపెల్లర్లు లాండింగ్ గీరు, చక్రాలు ఈ ప్రమాదంగు వరిధిలో చెల్లాచెదురుగా పడిపోయాయి

విమానం ఇంజను చెడిపోయిందని తెలిసి ఈ విమానం సిబ్బంది నాగపూర్‌లోని సోనెగాం విమానాశ్రయాధికారిని, విమానాన్ని దించుకోడానికి అనుమతి కోరారు. ఆయన అనుమతించేలోగానే విమానం పట్టు తప్పిందనీ దాన్ని విమానాశ్రయంలో దించడం సాధ్యంకాదనీ, కనుక ఒక తటాకం సమీపంలో దాన్ని దించుకుంటున్నానని పైలటు విమానాశ్రయాధికారికి తెలియజేసి అదేవిధంగా దించుకున్నారు.

రైల్వేశాఖలో ఉన్నవిధంగానే సదుపాయాలు కల్పించనున్నట్లు లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 20

నెలకు రు. 300 లకు మించని వేతనాలు పొందుతున్న కేంద్రప్రభుత్వోద్యోగుల సంతానానికి విద్యాభ్యాస సహాయ పథకాన్ని కేంద్రప్రభుత్వం సిద్ధాంత రీత్యా ఆమోదించింది. ప్రస్తుతం రైల్వేశాఖ సిబ్బందికి అమలు జరుగుతున్న ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వోద్యోగులందరికీ విస్తరించాలని ద్వితీయ వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది.

ఈ పథకం ప్రకారం తాము ఉద్యోగం చేస్తున్న చోట సరియైన విద్యాబోధనావకాశాలు లేనప్పుడు తమకిష్టంవచ్చిన బోర్డింగు వాటాలలో తమ సంతానానికి విద్య చెప్పించుకునే వీలు ప్రభుత్వోద్యోగులకు కలుగుతుంది. ఈ పథకం వివరాలు సిద్ధం అవుతున్నాయి.

ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా నేడు లోకసభలో ప్రకటించారు. శ్రీయుతులు ఎస్ ఎం. బెనర్జీ కటికి. తంగమణి ప్రశ్నలకు సమాధానం లోక్‌సభకు ఆమె సమర్పించిన వివరణ పట్టికలో ఇంకా ఈ క్రింది వివరాలు ఉన్నాయి

రెండవ తరగతి పదవినుండి మొదటి తరగతి పదవికి ప్రమోషను లభించినప్పుడు మొదట చేస్తున్న పదవిలో ఒక ఇంక్రిమెంటును ఇచ్చి, ఆ తరువాత ప్రమోషను లభించిన పదవిలో ఏచ్చే వేతన మొత్తాన్ని లెక్కకట్టాలనే సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది. ఈ విషయంలో తాత్కాలిక ఉద్యోగులకు, పర్మెనెంటు ఉద్యోగులకూ మధ్య ఎటువంటి వివక్షత ఉండదు. దీనికి సంబంధించిన ఉత్తరువులు త్వరలోనే జారీ అవుతాయి

అలాగే ఉద్యోగి బదిలీ అయినప్పుడు రు. 150 కి మించకుండా నగం నెల జీతాన్ని ఏకమొత్తంగా చెల్లించాలనే సిఫారసును కూడా ప్రభుత్వం ఆమోదించింది. పోతే ప్రస్తుతరేట్లకు 50 శాతం ఖర్చులను పెంచాలనే సిఫారసును ప్రస్తుతం అమలులోఉన్న ప్రయాణభత్యాల నియమాల దృష్ట్యా పరిశీలించడం జరుగుతున్నది.

పారిశ్రామిక సిబ్బందికీ, వారి కుటుంబాలకూ, పారిశ్రామికేతర సిబ్బందికి లభించే వైద్య సౌకర్యాలన్నీ లభించాలనే సిఫారసునుకూడా సిద్ధాంత రీత్యా ప్రభుత్వం ఆమోదించింది.

విడి కాన్సిళ్ళ పద్ధతిలో మధ్యవర్తి సంఘాలనునియమించడానికి, మధ్యవర్తి పరిష్కారాన్ని అనివార్యం చేయడానికి వీలు కల్పిస్తూ త్వరలోనే ప్రభుత్వం బిల్లును ప్రతిపాదించబోతున్నది. ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకు తగు అవకాశాలు కల్పించాలనే సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది

కేంద్రప్రభుత్వోద్యోగాలలో నియామకాలను, తదనుగుణమైన శాఖలలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను బదిలీచేయడం ద్వారా జరపాలనే సిఫారసును ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించడంకూడా జరుగుతున్నది.

దయాళ్ కాంగోతిరిగి వెళ్లరని వదంతులు

సమితివర్గాల ఖండన

ఐక్యరాజ్యసమితి మార్చి 20

ఐక్యరాజ్యసమితికి ప్రధాన కార్యదర్శి డాగ్‌హామర్‌షెల్డ్‌తో సలహా సంప్రదింపులు జరపటానికి వచ్చిన ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ పక్షంరోజులలోగానే తిరిగి తప్పనిసరిగా కాంగోకు వెళ్ళగలరని నిన్నరాత్రి ఇక్కడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

కాంగో పరిస్థితిని ఎదుర్కొనటంలో శ్రీ దయాళ్ పక్షపాతం ప్రదర్శిస్తున్నదంటూ తీవ్రంగా విమర్శిస్తున్న కొన్ని అమెరికన్ పత్రికలలో ఆయన తిరిగి కాంగోకు వెళ్ళకపోవచ్చునంటూ జరుగుతున్న ఊహాగానం పై వ్యాఖ్యానం చేస్తూ అక్కడివారు పైవిధంగా అన్నారు

కాంగోకు సిలోన్ యుద్ధదళాలు

ఐక్యరాజ్యసమితి, మార్చి 20

కాంగోలో ఐక్యరాజ్యసమితి సైన్యంలో పని చేయటానికిగాను సిలోన్ 800 నుంచి 1080 వరకు సంఖ్యగలఒక కంటింజెంటును పంపటానికి నిర్ణయించినట్టు నేడిక్కడి దౌత్య వర్గాలద్వారా తెలిసింది.

తెలంగాణాలో పురపాలక సంఘాల ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

తెలంగాణా ప్రాంతంలోని 17 పురపాలక సంఘాలకు ఏప్రిల్ 26వ తేదీని ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల సందర్భంలో నామినేషన్ ఉపసంహరణకు మార్చి 28 వతేదిని గడువుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకటన చేసింది. ఎన్నికలు జరుగనున్న పురపాలక సంఘాలు ఇవి: నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట, ఆదిలాబాద్, నిర్మల్, ఖమ్మం, సిరిసిల్లా, బోధన్, మెదక్, సిద్దిపేట, మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట వరంగల్, తాండూర్, కరీంనగర్, జగిత్యాల

తెలంగాణా పురపాలక సంఘాలలో వర్జాస్వామ్య విధానాన్ని 8 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టిన అనంతరం ఎన్నికలు జరగడం ఇది రెండవసారి.

కాఫీతోటలు పెంచటానికి రు. 10 కోట్లు కేంద్రసహాయం

శాసనసభలో అటవీశాఖపద్దు చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 20

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో, 50 వేల యకరాలలో, కాఫీతోటలు పెంచే పథకానికి రు. 10 కోట్లు ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం ఆమోదించిందనీ, ఈ మొత్తాన్ని ప్రణాళికా కేటాయింపులలోనుంచి యివ్వడానికి సూత్రప్రాయంగా ఆమోదించిందనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనసభలో ప్రకటించారు.

శాసనసభలో అటవీశాఖ, మత్స్యశాఖ, పశుపోషణశాఖల పద్దులను ప్రవేశపెడుతూ కొస్తా ప్రాంతంలో పల్లెకారుల పరిశ్రమాభివృద్ధికి మరో రు. 5 కోట్ల పథకంగూడా పరిశీలనలో వున్నదని వారు వెలడించారు.

నేటిసాయంత్రం గం 4లకు ప్రారంభం కావలసిన శాసనసభ సమావేశం 'కోరం' లేని కారణాన అరగంటసేపు వాయిదా పడింది, నిర్ణీత కనీస సంఖ్యలో సభ్యులు హాజరు కావటంతో ప్రారంభమైన సభలో ప్రసంగిస్తూ ప్రతియేటా 'గోసేవారాధన' బ్రహ్మోత్సవం జరుపుతూ, పశుసంపదలో ప్రత్యేకంగా అభివృద్ధి శక్తులు వర్ధిల్లాలని శ్రీ సత్యనారాయణ (కమ్యూనిస్టు) కోరారు.

అడవిభూములుసాగులోకి తెచ్చేందుకు వ్యవసాయ పనిముట్లు విరివిగా సరఫరా చెయ్యాలని శ్రీ రాజేశ్వరరావు (కాంగ్రెసు) కోరారు.

శ్రీ సూర్యనారాయణ, గున్నయ్య గారలు బడ్జెటు పద్దును బలపరిచారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాజగోపాలు నాయుడు అటవీశాఖ పరిపాలనా తీరును ఆమూలాగ్రం సవరించాలని కోరారు. అడవులను పడగొట్టడంపట్ల శ్రీ వి. రామారావు (కాం) ఆందోళన వ్యక్తపరిచారు. ప్రతి గ్రామంలోను వేపల చెరువులు పండాలని శ్రీ కాకాని వెంకటరత్నం (కాం) సూచించారు. జమీందారీ అడవుల్లో సాగవుతున్న భూములు గురించి సమగ్ర వివరణ జరగాలని శ్రీ పేట బాపయ్య (కాం) సూచించారు.

పుల్లరి రేటు తగ్గించాలని శ్రీరామబ్రహ్మంగారు కోరారు. జెన్తలను యితర వెనుకబడిన తరగతులతో సమానంగా చూడాలని, అడవి బిడ్డ అర్థ వెంటనే పంపిణీ చెయ్యాలని శ్రీ నాగేశ్వరరావు (కమ్యూనిస్టు) కోరారు

కోత ప్రతిపాదనలన్నీ వీగిపోయిన పిమ్మట బడ్జెటు పద్దును సభ ఆమోదించింది.

శాసనసభలో అటవీశాఖ, మత్స్యశాఖ, పశుపోషణశాఖల పద్దులను ప్రవేశపెడుతూ కొస్తా ప్రాంతంలో పల్లెకారుల పరిశ్రమాభివృద్ధికి మరో రు. 5 కోట్ల పథకంగూడా పరిశీలనలో వున్నదని వారు వెలడించారు.

నేటిసాయంత్రం గం 4లకు ప్రారంభం కావలసిన శాసనసభ సమావేశం 'కోరం' లేని కారణాన అరగంటసేపు వాయిదా పడింది, నిర్ణీత కనీస సంఖ్యలో సభ్యులు హాజరు కావటంతో ప్రారంభమైన సభలో ప్రసంగిస్తూ ప్రతియేటా 'గోసేవారాధన' బ్రహ్మోత్సవం జరుపుతూ, పశుసంపదలో ప్రత్యేకంగా అభివృద్ధి శక్తులు వర్ధిల్లాలని శ్రీ సత్యనారాయణ (కమ్యూనిస్టు) కోరారు.

అడవిభూములుసాగులోకి తెచ్చేందుకు వ్యవసాయ పనిముట్లు విరివిగా సరఫరా చెయ్యాలని శ్రీ రాజేశ్వరరావు (కాంగ్రెసు) కోరారు.

శ్రీ సూర్యనారాయణ, గున్నయ్య గారలు బడ్జెటు పద్దును బలపరిచారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాజగోపాలు నాయుడు అటవీశాఖ పరిపాలనా తీరును ఆమూలాగ్రం సవరించాలని కోరారు. అడవులను పడగొట్టడంపట్ల శ్రీ వి. రామారావు (కాం) ఆందోళన వ్యక్తపరిచారు. ప్రతి గ్రామంలోను వేపల చెరువులు పండాలని శ్రీ కాకాని వెంకటరత్నం (కాం) సూచించారు. జమీందారీ అడవుల్లో సాగవుతున్న భూములు గురించి సమగ్ర వివరణ జరగాలని శ్రీ పేట బాపయ్య (కాం) సూచించారు.

పుల్లరి రేటు తగ్గించాలని శ్రీరామబ్రహ్మంగారు కోరారు. జెన్తలను యితర వెనుకబడిన తరగతులతో సమానంగా చూడాలని, అడవి బిడ్డ అర్థ వెంటనే పంపిణీ చెయ్యాలని శ్రీ నాగేశ్వరరావు (కమ్యూనిస్టు) కోరారు

కోత ప్రతిపాదనలన్నీ వీగిపోయిన పిమ్మట బడ్జెటు పద్దును సభ ఆమోదించింది.

కేరళ బ్యాంకుల వ్యవహారం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సంప్రదింపులు ఉగ్రం

న్యూఢిల్లీ మార్చి 20

దివాలా తీసిన కేరళ పాలైబ్యాంకు, మారుతోరియంలో ఉన్న మరో ఐదు బ్యాంకుల విషయమై కేరళ ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాన్ని అరికమంత్రి మొరార్జీ దేశాయితో ఈవేళ కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీఆర్ శంకర్ చర్చించారు.

తమ చర్చలవల సత్ఫలితాలేవీ కలుగలేదనీ, ఈ వ్యవహారం పరిష్కారానికి రిజర్వుబ్యాంకు వారి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను తమకు చూపించారని అయితే తమ మంత్రివరంతో చర్చించినమీదట గాని ఈ విషయమై తామేదీ చెప్పడానికి వీలుపడదని ఆయన అన్నారు

ఈ వ్యవహారం త్వరగా తేలకపోతే రాష్ట్ర ఆర్థికస్థితి అస్తవ్యస్తం అయ్యే ప్రమాదం ఉన్నదని ప్రస్తుతం రు. 20 కోట్ల ప్రభుత్వ ధనం స్తంభించి పోయిందనీ, కొందర్లు 50 శాతం తక్కువకు వస్తున్నాయనీ ఆటవీ కంట్రాక్టులు ఇవ్వడం నిలిచిపోయిందనీ శంకర్ తెలియజేశారు

సంకీర్ణ మంత్రివర్గం

శ్రీ శంకర్ ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి తదితర అగ్రనాయకులను కలుసుకుని కేరళ సంకీర్ణ మంత్రివర్గ భవిష్యత్తును తదితర రాజకీయ సమస్యలను చర్చించినట్లు తెలుస్తున్నది

సంకీర్ణ మంత్రివరంలోని ఒక పక్షమైన ప్రజాసోషలిస్టు మంత్రులపై వచ్చిన ఆరోపణలు చర్చలలో ప్రాధాన్యంవహించినట్లుతెలుస్తున్నది

రెండవ బాండుంగ్ మహాసభ ఆవశ్యకత

ఆసియాఫ్రికా రాజ్యాధినేతలకు ప్రత్యేక రాయబారి ద్వారా సుకర్నో సందేశాలు

కైరో, మార్చి 19

ఆసియా ఆఫ్రికా రాజ్యాధినేతల రెండవ బాండుంగ్ మహాసభను ఏర్పాటుచేయాలనీ ప్రతిపాదిస్తూ ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు వ్రాసిన ఒక లేఖను తీసుకొని ఇండోనీషియా నుంచి ప్రత్యేక రాయబారి శ్రీమతి సౌబిని కైరో చేరుకున్నారు.

శ్రీమతి సౌబిని వారం రోజులపాటు కైరోలో ఉంటారు. రెండు రోజులలో ఆమె అధ్యక్షుడు నాసర్‌ను కలుసుకోవచ్చునని భావించబడుతున్నది. ఆయన సమాధానాన్ని తీసుకొని ఆమె జార్జ్టౌం వెడతారు. అక్కడ సుడాన్ ప్రధాని ఇబ్రాహీం అబ్బౌద్‌కు ఆమె ఇటువంటి లేఖనే అందజేస్తారు.

ఇదివరకు ఇటువంటి లేఖలే సిలోన్, కాంబోడియా, బర్మా రాజ్యాధినేతలకు అందజేసినట్టు ఆమె విలేకరులకు చెప్పారు. ఆ దేశాలలో తమకు లభించిన సమాధానాలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు

ఆసియాఫ్రికా దేశాల ప్రజలను ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా ఈ దేశం స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోటానికాను అనుసరించదగు మార్గాన్ని నిర్ణయించటానికి వీలుగా ఆసియాఫ్రికా దేశాల రెండవ బాండుంగ్ మహా సభను వెంటనే ఏర్పాటు చేయటం అవసరమని ఆ లేఖలో సుకర్నో అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ కైరోచేరిక

కైరో, మార్చి 20

భారత ప్రధాని నెహ్రూ కైరోచేరినట్టు కైరోరేడియో నిన్న సాయంకాలం ప్రకటించింది.

విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, ఇతర ప్రభుత్వ నాయకులు స్వాగతం చెప్పారు. తత్ఫలితంగా శ్రీ నెహ్రూ సిబ్బందివారికి విశ్రాంతి

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 20

ప్రారంభ ధర	33 33
ముగింపు ధర	33.28

మైసూరులో హరిజనులకు గృహ వసతి

విజయనగరం, మార్చి 20

విజయనగరం తాలూకా పెదమజ్జిపాలెం బొందపల్లి గ్రామంలోవున్న 280 హరిజన కుటుంబాలకు గృహవసతి కల్పించాలని, విజయనగరం తాలూకా హరిజనులకు ఇంత నేలమాలు ఇచ్చే కార్యక్రమం చురుకుగా జరిపించాలని సంక్షేమ శాఖా మంత్రికి ఒక నివేదికను సమర్పించారు. గజపతి నగరంలో హరిజన హాస్టలు కూడా ఏర్పాటు చేయాలన్నారు.

కాశ్మీర సమస్యపై నెహ్రూతో ప్రస్తావన

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వెల్లడి

కరాచీ, మార్చి 19

భారత ప్రధాని శ్రీ నెహ్రూతో తాను లండన్‌లో జరిపిన సంభాషణలలో కాశ్మీర్ సమస్యను ప్రస్తావించానని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న రాత్రి విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు. "నేను చెప్పిన మాటలను శ్రీ నెహ్రూ చాలా శ్రద్ధతో ఆలకించారు గాని సమాధానం మాత్రం ఏమీ చెప్పలేదు" అని ఆయన అన్నారు. తూర్పు పాకిస్తాన్, ఇండియాల మధ్య గంగానదీ జలాల పంపిణీ విషయమై ప్రధానంగా తమ చర్చలు జరిగాయని ఆయన వివరించారు. "ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించుకోవలసిన అవసరాన్ని గురించి ఆయనకు నొక్కి చెప్పాను. ఈ వివాదాలలో కాశ్మీర్ వివాదం అత్యంత ప్రధానమైనది. దీని ఫలితంగా మొత్తం భారత ఉపఖండమే దుర్భలమై పరాయివారు కన్నెత్తి చూడడం సాధ్యమవుతున్నది" అని ఆయన అన్నారు ప్రధానుల సమావేశంలో పరిశీలించిన, నిరాయుధీకరణ సమస్యలపై ప్రధానంగా చర్చ జరిగిందనీ దక్షిణాఫ్రికా ఉపసంహరణతో కామన్వెల్త్‌లు నిజమైన "వివిధ జాతుల సమ్మేళనం"గా రూపొందించనీ ఆయన అన్నారు దక్షిణాఫ్రికా కామన్వెల్త్‌లు నుంచి ఉపసంహరించుకున్నంత మాత్రంచేత ఆ దేశంలోని వర్ణ జాతుల సమస్య పరిష్కారం వాదన, పీడితులైన ఈ వరజాతుల బాధలను తొలగించడం అవసరమనీ ఆయన వివరించారు.

అంగోలా కల్లోలం

సంక్షోభ ప్రాంతంనుంచి 1000 మంది పిల్లల చేరవేత

లిస్బన్, మార్చి 20

ఉత్తర అంగోలాలో విధ్వంసక దళాలు చెలరేగిన ప్రాంతంనుంచి పోర్చుగీస్ అధికారులు 1000 మంది పిల్లలను నిన్న లువాండా చేర్చారని ఒక స్థానిక దినపత్రిక నేడు ప్రకటించింది. లువాండాలో మరో 800 మంది శరణార్థులు కూడా ఉన్నట్టు ఈ పత్రిక పేర్కొన్నది

అంగోలాలోని ఒక గ్రామంలో యావన్మంది స్త్రీలు, శిశువులహత్య

లిస్బన్, మార్చి 20

పోర్చుగీసు అంగోలాలోని లువాండాకు ఉత్తరంగా 400 మైళ్ళ దూరంలో ఉన్న ముడింబా గ్రామంలోని మహిళలు, పిల్లలు గత వారంలో జరిగిన దౌర్జన్యాలకు గురి అయి, యావన్మంది మరణించారు.

ఈ దుండగీండ్రు సమీపించినదాకా యూరపియన్లు, ఆఫ్రికన్లు పురుషులంతా తమ స్త్రీలను, పిల్లలను ఎత్తియిన గడ్డివాము లో దాచిపెడి పారిపోవాలన్నదారి అనే సమాచారాన్నా నికి వచ్చి, అక్కడనుంచి కొందరిని సహాయంగా తెద్దామనుకున్నారు.

వీరు తిరిగి వచ్చేసరికి వీరి కుటుంబాలన్నీ పూర్తిగా విధ్వంసం చేయబడి వారి శవాలు కన్పించాయి ఇందర్నీ వరుసగా తీసి అయిపోయినవి. ఈదుండగీండ్రు 300 మంది దాకా ఉన్నారు. ఈవిషయాన్ని లిస్బన్ వార్తా పత్రిక లువాండా విలేకరి తెలియచేశారు.

మావో ఇయో అనే మరో గ్రామంలో యీ దుండగీండ్రు గ్రామస్థులు నిద్రపోతుండగా వచ్చి యావన్మందిని వధించినట్టు పోర్చుగీసు వార్తాసంస్థ 'లుసిటానియా' ప్రకటించింది.

ఎంతమంది మరణించిందిసంఖ్యా వివరాలు తెలియవు.

మొరాదాబాదులో ప్రశాంత పరిస్థితి

మొరాదాబాద్, మార్చి 20

నిన్న అలరకు గురయిన మొరాదాబాద్ పట్టణంలో నేడు ప్రశాంత పరిస్థితి నెలకొన్నది. దుకాణాలలో అధికభాగం నేడు తెరువబడ్డది. మిగిలిన దుకాణాలను కూడా తెరిపించడానికి ప్రయత్నాలు జరిగాయి. పాఠశాలలు మాత్రం తెరువబడలేదు. జిల్లా మజిస్ట్రేటు నేడొక ప్రకటన చేస్తూ పరిస్థితి మెరుగుగా ఉన్నా శాంతి, భద్రతల పరిరక్షణకు చేసిన ఏర్పాట్లను సమీక్షించడం జరగదని అన్నారు. బస్తీ శాంతి సంఘాలు ఏర్పడి పని చేస్తున్నాయనీ, పోలీసు గస్తీ అహోరాత్రాలు కొనసాగుతున్నదని అయిన వివరించారు. రోహిల్ ఖండ్ డివిజన్ కమీషనరు నేడు ప్రముఖులుతోసమావేశం ఒకదానిని ఏర్పాటుచేసి శాంతి భద్రతల పరిరక్షణలో తోడ్పడుటలసిందని విజ్ఞప్తి చేశారు ఇతర జిల్లాలనుంచి అదనపు పోలీసుబలగాలు రప్పించబడాయనీ, శాంతికి భంగం కలిగించేవారిపై తీవ్ర చర్యలు తీసుకొనగలమనీ హెచ్చరించారు.

లావోసులో సైనిక చర్యలకు సంసిద్ధత

ఆస్ట్రేలియా సేనాని ప్రకటన

బాంకాక్, మార్చి 20

లావోస్‌లో జోక్యం కల్గించుకొనాలన్న రాజకీయ నిర్ణయాన్ని ఆగ్నేయాసియా కూటమివేసిన పక్షంలో కొలది గంటలలోనే సైనిక చర్యలకు ఆస్ట్రేలియా సేనలు సంసిద్ధం కాగలవని ఆస్ట్రేలియా నౌకాదళాధికారి వైస్ అడ్మిరల్ రాయ్‌టేలింగ్ నేడిక్కడ ప్రకటించారు. ఆగ్నేయాసియా కూటమి సభ్య రాజ్యాల సైనిక సలహాదార్ల సమావేశంలో గత బుధవారంనాడు ఈయన ఆస్ట్రేలియా ప్రతినిధిగా పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం
21 మార్చి, 1961

శ్రీ ప్లవనామ సం॥ చైత్ర శుద్ధ పంచమి సాయంత్రం 5.12 వరకు. కృత్తిక రాత్రి 10-15 వరకు. వర్జ్యం ఉదయం 9-53 మొదలు 11-32 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి, ప్రత్తినూలు కొద్ది పెరుగుదల, నూనె దినుసులు తేజి చింతపండు, బెల్లం, పసుపు, మిర్చి వగైరా చురుకుదల. ధాన్యాలు, అపరాలు ధరలు పెరుగును.

రైతులకు:- మామూలు వ్యవసాయపు పనులు మాత్రం చూచుకొనుట మంచిది. నరహరి తగాయిదాలు రాకుండా జాగ్రత్త పడాలి.

మంచి చెడలు:- దాన ధర్మాలు చేయుటకు, దేవతా కార్యాలను, నూతన ప్రారంభములకు, యంత్రములు, వాహనాలు కొనుటకు, అమ్ముటకు, అధికారులతో వ్యవహరించుటకు మంచిది. ప్రయాణాలకు మంచిదికాదు.

అదృష్ట సంఖ్యలు:- 3-7-9.

ఆంధ్రభూమి

మంగళవారం 21 మార్చి 1961

ప్రధాన మంత్రుల సమావేశం

కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశం పూర్తి అయింది. క్రిందటి పది సమావేశాల్లో ప్రధాన మంత్రులు చర్చించిన విషయాలనే ఈ సమావేశంలోనూ చర్చించినా, నిరాయుధీకరణ, అణ్వస్త్ర నిషేధం మొదలైన విషయాలపై ఈ సమావేశం అతిముఖ్యమైన ప్రతిపాదనలను అమోదించినది.

ఈ సమావేశం వెనుకటి సమావేశాలంత ప్రశాంతంగా జరగలేదు. అంత సంతోష ప్రదంగా సమాప్తం కాలేదు. దక్షిణ ఆఫ్రికా కామన్వెల్తు సభ్యత్వాన్ని వదులుకోవడం ఏ విధంగా సంతోషకరమైన విషయంకాదు. జాతివిచక్షణ విధానాలను మొదట్నుంచీ ప్రతిఘటిస్తున్న భారత దేశంకూడా డాక్టర్ వెర్వోర్డ్ విధానాలను మార్పించడానికి ప్రయత్నించిందేగాని, దక్షిణ ఆఫ్రికాను కామన్వెల్తు నుంచి వెలివేయడానికి ప్రయత్నించ లేదు. రిపబ్లిక్‌గా అవతరించిన తర్వాత కూడా కామన్వెల్తులో సభ్యత్వం ఇప్పించమని దక్షిణ ఆఫ్రికా పెట్టుకున్న దరఖాస్తును, ప్రధాన మంత్రుల సమావేశంలో జాతివిచక్షణ విధానాలపై జరిగిన తీవ్ర విమర్శల దృష్ట్యా ఆదేశ ప్రధాన మంత్రి ఉపసంహరించుకున్నారు. ఈ నిర్ణయానికి బాధ్యుడు పూర్తిగా దక్షిణ ఆఫ్రికా ప్రధానమంత్రే.

భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించినట్లు దక్షిణ ఆఫ్రికా వైదొలగడం వల్ల కామన్వెల్తు నిజంగా పటిష్ఠమైంది. కామన్వెల్తు ప్రధాన మంత్రులు ఇక మీదట మానవ హక్కులకు సంబంధించిన జాతి విచక్షణ విధానాన్ని చర్చించవలసిన అవసరం వుండదు. అయితే ఈ పరిణామాన్ని కామన్వెల్తులోని శ్వేత రాజ్యాలు అంత మనస్ఫూర్తిగా అంగీకరించడంలేదు. జాతివిచక్షణ విధానం కేవలం దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ అంతరంగిక వ్యవహారం అని వీరు వాదిస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ రాబర్ట్ మెన్జీస్ ప్రధాన మంత్రుల సమావేశం ఈ విధంగా ఒక దేశ అంతరంగిక వ్యవహారాన్ని చర్చించడం సత్సంప్రదాయం కాదని ప్రకటించారు.

ఎవరు ఏ అభిప్రాయాలను వెల్లడించి నప్పటికీ దక్షిణ ఆఫ్రికా సంఘటన ఎవరికీ సంతోషప్రదంకాదు. కాగా శ్రీ రాజగోపాలాచారి హెచ్చరించినట్లు ఇకమీదట జాతివిచక్షణ విధానం తీవ్రమయ్యే ప్రమాదం వుంది.

నిరాయుధీకరణ, అణ్వస్త్ర నిషేధం, ప్రైలండని సమావేశ నిర్ణయాలు నిర్మాణాత్మకంగా వున్నవి. పరిశీలనకు అవకాశం ఇవ్వని నిరాయుధీకరణఒప్పందం నిరర్థకం. అణ్వస్త్రాల నిషేధంపై అంగీకారం కుదరని పక్షంలో పరిశీలనకు అవకాశం ఇచ్చే నిరాయుధీకరణ ఒప్పందం నిరుపయోగం. కామన్వెల్తు ప్రధానమంత్రులు ఈ విషయాలను స్పష్టం చేసి, ప్యాక్, పశ్చిమ రాజ్యాల వాదాలను సమన్వయం చేయగల ఒక రాజీ పథకాన్ని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను రష్యా, అమెరికాలు యథాతథంగా వేంటనే అమోదించగలవని ఎవ్వరూ ఆశించరు. అయితే ఈ రెండు దేశాల మధ్య నిరాయుధీకరణ అణ్వస్త్ర నిషేధంపై సంప్రతింపులు ప్రారంభం కావడానికి ఒక ప్రాతిపదిక ఏర్పడింది.

కామన్వెల్తు ప్రధాన మంత్రులు ఈ సమస్యను వాస్తవిక దృక్పథంతో పరిశీలించి పరిష్కారం లభించాలనే పట్టుదలతో ఈ రాజీ ప్రతిపాదనలను రూపొందించారు. నిరాయుధీకరణ సంప్రతింపులలో చైనాకూడా పాల్గొనాలని స్పష్టంగా వ్యక్తపరచక పోయినా, ఇతరరాజ్యాలుకూడా పాల్గొనాలని సూచించడం గమనింపతగ్గది. నిరాయుధీకరణ, తత్సంబంధమైన సమస్యలపై కామన్వెల్తు ప్రధాన మంత్రుల నిర్ణయాలు చాలా ప్రయోజనకరంగా వుండగలవు.

కాంగో, లావోస్ సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయకపోయినప్పటికినీ, ఈ సమస్యలు సత్వరం పరిష్కారం కావాలనే గాఢ వాంఛను ప్రధాన మంత్రులు వెల్లడించారు. సమావేశంలో పాల్గొన్న వారందరుకు కృషి చేస్తారనీ, ఆశింప వచ్చును.

భారతసరిహద్దులో సైనిక శిబిరం

అమెరికా కాంగ్రెస్ సభ్యుల విమర్శ

వాషింగ్టన్, మార్చి 20

భారత సరిహద్దుకు సమీపంలో పాకిస్థాన్‌లోని పరియస్‌లో 65 మిలియన్ డాలర్లతో సైనిక శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు అమెరికా కాంగ్రెస్ సంఘం మొన్న ప్రభుత్వాన్ని విమర్శించింది.

ఈ శిబిరాన్ని అమెరికా ధనంతో నిర్మించారు. ఇది భారత సరిహద్దుకు సమీపంలో ఉన్నది. అయితే రెండు పెద్ద నదుల మధ్య ఇది ఉన్నది. వాయవ్య సరిహద్దు ప్రాంతం నుంచి అనేకమైళ్ళ దూరంగా సరియైనబాట సౌకర్యంలేనిచోట ఉన్నది. సోవియట్ ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని ఆ నివేదికలో ఉన్నది. ఆ నివేదికను మొన్న ప్రచురించారు.

మేకల్సి, గొర్రెల్సి ప్రతినిత్యం యీ శిబిరంలో హత్య చేస్తున్నారని విదేశ వ్యవహారాల శాఖ విమర్శించింది

మొదటి అంచనాలకన్నా యీ శిబిరానికి ఎక్కువ ఖర్చు అయిందని కూడా విమర్శలు వచ్చాయి.

రానున్న మార్పులు, వివాదాలు

గోవింద వల్లభ్ పంత్ అస్తమించి అప్పుడే రెండు వారాలు కావస్తున్నది ఆయన కీర్తి దశ దిశలా వ్యాపించి ఉన్న సమయంలో ఆయన పరమ పదించారు. దేశం యావత్తూ దుఃఖసముద్రంలోమునిగి పోయింది ప్రభుత్వం యీ నష్టానికి ఎంతో విచారించింది ఆయన చేసిన దేశసేవ, కాంగ్రెస్‌లో ఆయన పాత్ర, పార్లమెంటరీ రంగంలో ఆయనఅనుభవం ఆధునికచరిత్రలో ఒకభాగమై పోయినవి.

దేశం ఆయనమరణానికి ఎంతగా విచారించినా, నిజంగా ఆయన మరణం తీరనిలోటు. కాలం గడిస్తేనే కాని కొన్ని నష్టాల ఫలితం సరిగా తేలదు పంత్ మరణం అలాంటి వాటిలో ఒకటి చారిత్రకదృక్పథంతో దానిని సరిగా అంచనా వేయవలసి ఉన్నది

పంత్ మరణంవల్ల కాంగ్రెస్‌కు ఒక జ్యోతి ఆరిపోయింది. ప్రభుత్వానికి ఒకమూలస్తంభంనిరిగిపోయింది దేశం అనుభవంగల ఉత్తమ నాయకుణి కోల్పోయింది. ప్రభుత్వ రంగంలోను, కాంగ్రెస్‌లోను కూడా నెహ్రూ తరువాత, ఆయనదే పైచేయి

ప్రధానికి పంత్ మరణం నిజంగా వ్యక్తిగతంగా తీరనిలోటు నెహ్రూకు ఆయన కుడిభుజం వంటివాడు. నెహ్రూప్రభుత్వానికి స్థిరత్వాన్ని చేకూర్చటంలో ఆయనప్రముఖపాత్రవహించాడు అలాంటి వ్యక్తిని పోగొట్టుకొన్న దేశాన్ని గురించి ఆలోచించటప్పుడు "ఒంటరివాడవయి పోయాను", నాజీవితం ఎడారిప్రాంతమైపోయింది" అనే పదాలను నెహ్రూ పాడటంసహజమే నెహ్రూ తనమనోభావాలనువెల్లడించటానికి యీ పదాలను వాడాడు.

నేటినుంచీ ప్రధానిఒంటరివాడయి పోయాడనే మాట యదార్థమే నేటి నుంచీ ఆయనకు ఆయనే సలహా ఇచ్చుకోవాలి తనకుతానేఆలోచించుకోవాలి

అంతర్జాతీయ వ్యవహారాల సంగతి ఎలాఉన్నా - దక్షిణాఫ్రికాలో జాతిద్వేషమూ, కాంగోలో సామ్రాజ్యవాదమూ ఏ స్థితిలోఉన్నా నెహ్రూ స్వదేశంలోని వ్యవహారాలపై ఇక నుంచీ దృష్టి కేంద్రీకరించవలసి ఉంటుంది

లండన్‌నుంచి తిరిగిరాగానే కొన్ని మార్పులు చేయవలసి ఉంటుంది ఎన్నికలు ఇక ఎంతో దూరంలోలేవు అవి సమీపిస్తూనే ఉన్నాయి అందువల్ల ఇప్పుడే మార్పులుచేసినా, అవి కేవలం లాంఛన ప్రాయమైనవి; తాత్కాలికమైనవి. మంత్రిమండలి పునర్నిర్మాణానికి అవసరమేమీ కనిపించదు దానికి తగిన కారణమేమీ లేదు.

హోంశాఖ ఖాళీపై ఊహాగానాలు

హోంశాఖ ఖాళీని భర్తీ చేయడం మొదటి విధి దానిపై ఊహాగానాలు జరుగుతున్నాయి. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిపట నెహ్రూకు అభిమానమున్నదని కొందరు ఊహిస్తున్నారు. మరికొంతమంది మొరార్జీ దేశాయ్ యీ హోంశాఖను చేపట్టి ఆరిక శాఖను వదిలేస్తారని అంచనా వేస్తున్నారు శాస్త్రి హోంమంత్రి అయితే వాణిజ్యమంత్రిగా మరొకరిని చేయాలి, మొరార్జీ దేశాయ్ హోంమంత్రి అయితే ఆరికమంత్రి మరొకరు కావాలి. 'జన్మతః హోంమంత్రి' అనే గౌరవం మొరార్జీ కున్నదంటే నేను అంత తేలికగా అంగీకరించను. ఆ పదవికి ఆయన ఆశిస్తూ తనకన్నా జూనియరుకు యీ పదవిని లభించనీయకూడదని ఆయన భావిస్తున్నారంటే నేను విశ్వసించను. ఇలాంటి విషయాల్లో అనుభవం ఒక్కటే కాదు గుర్తించవలసింది. ఇతర విషయాలు కూడా ఆలోచించాలి. ఆర్థికమంత్రిగా ఉత్తమంగా వ్యవహరిస్తున్న మొరార్జీని కదిలించకుండా అలాగే అట్టే పెడితే నేనేమీ ఆశ్చర్యం చెందను.

హోంశాఖతో పరిచయం ఏర్పడటానికి అవకాశం లభించిన శ్రీలాల్ బహదూర్ శాస్త్రికే బహుశా ఆస్థానంలో ఉంచవచ్చు. మరొకరికి వాణిజ్య శాఖను అప్పగించవచ్చు కేంద్రంలో ఉన్నవారికి సమరత తెలివితేటలు లేవనే ఉద్దేశంతో ఏదో ఒక రాష్ట్రంనుంచి ఎవరినో ఒకరిని యీపదవికి ఆహ్వానించవచ్చు ననే ఊహను తేలికగానే త్రోసివేయవచ్చు. భవిష్యత్తు నిలకడగా లేనప్పుడు రాష్ట్రంనుంచి కేంద్రానికి కదిలించే పనిని ఎవరూ చేయరు.

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడుగా శ్రీమాన్ సి. రాజగోపాలాచారి ప్రసిద్ధి కెక్కిన తరువాత. రెండవసారి ఢిల్లీ విచ్చేశారు. మొదటిసారి రాజాజీ ఢిల్లీ వచ్చినప్పుడు, నెహ్రూ రాజాజీ ఎంత యువకుడుగా ఉన్నాడో చూసేందుకు వెళ్ళి దర్శించాడు యీసారి రాజాజీ పాలంవిమానాశ్రయంనుంచి నరాసరి జబ్బుగా వున్న పంత్‌గృహానికివెళ్ళి ఆయనను సందర్శించాడు. భ్యాతి గడించిన జాతీయనాయకులు రాజకీయ విభేదాలను వ్యక్తిగత మర్యాదలతో జోక్యం చేసుకోనేకుండా అవతలఉంచేయడం నిజంగా హర్షించదగినది, పార్టీ వివాదాల్లోకి వ్యక్తిగత ద్వేషాలను దూరనియకుండా ఉంచటం రాజకీయ రంగంలో చాలా అవసరం.

నెహ్రూపట్ల రాజాజీకి, రాజాజీపట్ల నెహ్రూకు గౌరవాదరణలుఉన్నాయి కాని రాజకీయ రంగంలో మాత్రం ఒకరినొకరు "మనస్ఫూర్తిగా" ద్వేషిస్తారు. ప్రధాని దృష్టిలో రాజాజీ మొదటి తరగతి అభ్యుదయ నిరోధకుడు రాజాజీ దృష్టిలో నెహ్రూ పశ్చాత్తాపం చెందని మొదటి తరగతి కమ్యూనిస్టు.

అతిశయోక్తుల సంగతి ఎలాఉన్నా స్వతంత్రపార్టీ కాంగ్రెస్‌ను నాశనం చేయడానికి పూనుకున్నది కాంగ్రెస్ స్వతంత్ర పార్టిని నామరూపాలులేకుండా చేయటానికి పట్టుదలగా ఉన్నది ఇది మాత్రం సత్యం. ఇంతవరకూ, కాంగ్రెస్ హేళనలవల్ల స్వతంత్రపార్టీ కాని, స్వతంత్రపార్టి నిరాధారవణల వల్ల, కాంగ్రెస్ కాని దెబ్బతినలేదు

పోరాటంసాగుతూనే ఉన్నది. ఇది రోజుకు రోజుకు ప్రబలమవుతున్నది శత్రువైన కాంగ్రెస్‌ను చిందరవందర చేసేందుకు రాజాజీ తన మేధాశక్తి యావత్తును - వినియోగించి రంగంలోకి దిగాడు ఆయన రంగంలోకి రావడంపట్ల కాంగ్రెస్ వాదులకు కమ్యూనిస్టులకు ఆశ్చర్యం కలుగకపోయినా, మిగిలిన వారంతా సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయారు అదృష్టవశాత్తూ, రాజాజీవని తేలికయింది. దానికి కారణం ఆయన పార్టిబలం కాదు. కాంగ్రెస్ బలహీనత

దీర్ఘకాల అధికారం

దీనికి కారణం తెలిసికోడం అంత కష్టంకాదు. సాధారణంగా, ఏ రాజకీయపార్టీ అయినా దీర్ఘకాలం అధికారంలో ఉంటే, అది అనుమానాస్పదమవుతుంది. ఇతరులకు కళ్ళుకుడుతాయి.

కాంగ్రెస్ యీ లోపాన్ని గుర్తించకుండా, మరింత దురంధరయినిష్ఠమైపోయింది. పదవులు, అధికారము గుత్తకు తీసుకొని ఇతరుల ఈర్ష్యకు ద్వేషానికి గురిఅయింది. పార్టీలో కలతలు వివాదాలు పెచ్చుమీరి పోయినవి. నెహ్రూ ప్రభుత్వంలో ఉన్నలోపాలవల్ల, అత్యాచారాలవల్ల దేశం వినాశనాన్నో, కమ్యూనిజాన్నో ఎదుర్కోవలసి ఉంటుందని రాజాజీ ప్రగాఢవిశ్వాసం. దేశాన్నియీప్రమాదాలనుంచి విముక్తి చెందించాలంటే, పదవులలోనుంచి అధికారంలోనుంచి కాంగ్రెసును బయటికి పంపించేయాలని అయన అభిప్రాయం.

ఆయన సిద్ధాంతాన్ని స్థూలంగా అంగీకరించినంత మాత్రాన. ఆయన పార్టీపట్ల అభిమానం చూపించినట్లు కాదు కాంగ్రెసుపట్ల ద్వేషం ఉన్నంతమాత్రాన, స్వతంత్రపార్టీని బలపరచినట్లు కాదు వోటర్లు తమ ఓట్లను ఆ పార్టీకి యీ పార్టీకి చెదురుగా ఇచ్చి వృథాచేసుకోవాలని వాంఛించరు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి సమర్థత బాధ్యతగల ప్రతిపక్షాన్ని సృష్టించి, స్వతంత్ర పార్టీ ఇప్పటికే దేశానికి మహత్తర సేవచేసింది. కనీసం కొన్ని రాష్ట్రాలలోనైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి, ఎన్నికలలో కాంగ్రెస్‌ను ధైర్యంతో ఎదుర్కోగలదని ప్రజలను ఒప్పించగలిగితే, స్వతంత్రపార్టి ప్రయోజనం సిద్ధిస్తుంది.

శ్రీమతి సుచేత కృపాలనీ ఉత్తర ప్రదేశ్ మంత్రిగా నియమించబడినందున ఏర్పడినఖాళీకి జరుగుతున్న ఉప ఎన్నికలో స్వతంత్ర పార్టీ పోటీ చేయటానికి నిశ్చయించటం, రానున్న పెద్ద పోరాటానికి బీజాలు నాటినట్లవుతున్నది.

(ఇన్‌పా)

శ్రీ కె. ఈశ్వరదత్తు

తెలుగువారి తెలివి తేటలు

తెలుగువారికంటే తెలంగాణా వారే తెలివైనవారని రెవెన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి విధానసభలోనే వెల్లడించారు.

తెలుగువారు, తెలంగాణా వారినిమించి అక్షరజ్ఞానం కలిగి వుండవచ్చును గాని, వ్యవహార జ్ఞానం వారికి అంతగా లేదని శ్రీ రంగారెడ్డిగారి అనుభవం.

చదవేస్తే వున్న మతి పోయి వుంటుంది అంధ్రులకు. అయితే అంధ్రప్రదేశ్‌లో అంధ్రుల జనాభా తక్కువ. తెలంగాణా వారి జనాభాఎక్కువ. తెలంగాణా అంటే వెనుకటి హైదరాబాదు సంస్థానానికి చెందిన తొమ్మిది తెలుగు జిల్లాలు మాత్రమేకాదు.

రాయలసీమ జిల్లాలను హైదరాబాదు నవాబు లోగడ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇచ్చివేయడంవల్ల అవి అంధ్రప్రదేశ్‌లో చేరవుండెనే గాని వాస్తవానికి, చరిత్రను బట్టి ఈ దత్త మండలాలు తెలంగాణాకు చెందినవే. ఆ కాలంలో నైజాం నవాబుగారు ఈ మండలాలను బ్రిటిష్‌రాణికి దానంచేసి వుండకపోతే బళ్ళారి అంతా మననుంచి పోయివుండేది గాదు. మూడు తాలూకాలతోపాటు మరికొన్ని తాలూకాలైనా మనకు వచ్చి వుండేవి!

తెలివైన వారికి కొరత లేదు!

తెలుగు దేశంలో తెలివైనవారు తక్కువేమీ కాదు. చదువుకుని వున్న మతిని పోగొట్టుకున్న "సర్కారు జిల్లాల వారు" అల్ప సంఖ్యకులేగనుక అంధ్రప్రదేశ్‌కు అంత ప్రమాదం లేదు. తెలివితేటలేగాక అధికారంకూడా అంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా వారి పరంగా కాకపోయినా తెలంగాణా సన్నిహితుల పరంగానే వుంటున్నది.

తెలంగాణాకు దత్తమండలాల వారు ఎంత సన్నిహితులైనా, హితులు మాత్రం కాదని ఒక అపోహ వుంది. అంధ్రప్రదేశ్ ఏర్పడ్డానికి ముందు రాయలసీమ అగ్రనాయకులు కడప కోటిరెడ్డి గారు హైదరాబాదు సభలోనే "మనం మనం ఒకటే" అని తెలంగాణానాయకులకు చెప్పారు అంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అన్నిటా తమదే మెజారిటీ అవుతుందన్నారు.

సర్కారు జిల్లాలు

"సర్కారు జిల్లాలు" నేతి బీరకాయలు. జిల్లాల పేరులో మాత్రమే 'సర్కారు' కాని అసలు సర్కారు ఇతర జిల్లాలదే.

అంధ్ర రాష్ట్రం. అంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులుమాడండి! మొదటి ముఖ్యమంత్రి శ్రీప్రకాశంపంతులు గార్నివదలివేస్తేమిగతావారందరూ సర్కారు జిల్లాలకు చెందినవారే. నెల్లూరువారు సర్కార్‌లో చేరినా, సర్కారు జిల్లాల్లో చేరమంటారు!

రెవెన్యూమంత్రి రంగారెడ్డి గారు అంధ్రుల తెలివితేటలపై ఇచ్చిన తీర్పు అంధ్రులను చిన్నబుచ్చడంలేదు! అంధ్రులు పొట్టి హడావిడి చేసే జనం అని, ఒక విధమైనఅమాయకులని రెవెన్యూ మంత్రి భావం. అస్తి పాస్తులకు సంబంధించిన ఆధారాలే వారి వద్ద వుండవట. దాఖలాలు చూచుకోకుండాఅంతామాదే అని అనుకుంటూ వుంటారు. నిజం అంతే.

అంధ్రరాష్ట్రం సరిహద్దులనిర్ణయం చరిత్ర చూడండి. ఎంత తెలుగు ప్రాంతంఅటు మద్రాసు. మైసూర్ లోనూ, ఇటు ఒరిస్సాలోను చేరిపోయిందో చూడండి. అంధ్రులు అంధ్రులంఅనిగాకతెలుగువాళ్ళం అని చెప్పకుంటే కనీసం తెలివితేటలైనా మిగుల్తు!

పేరు గురించి పేచీ

అంధ్రశబ్దం గురించే తగాదాలున్నాయి. అంధ్రులా? అంధులా? అన్నదికూడా తేలలేదు. అంధ్ర రాష్ట్రం విశాలాంధ్రగా ఏర్పడే సందర్భంలో పేరు ఏముంటే బాగుంటుందో అనే ప్రశ్న "ఉత్పన్నమైనప్పుడు తెలంగాణా అనిపెట్టుకుంటేబాగుంటుందని అన్నారు. అయితే కమ్మిటిలో అంధ్ర తెలంగాణా నామకరాలురాజీపడిఆంధ్రప్రదేశ్ బాగుంటుందని తీర్మానించారు.

'తెలంగాణా' అని రాష్ట్రానికి నామకరణంచేసివుంటే ప్రాంతీయ అభిమాన, దురభిమానాలుఇంతగా పర్యవసించేవిగాదు.

అయితే మన రెవెన్యూ మంత్రిగారన్నట్లుఆంధ్రులకు అక్షర జ్ఞానం ఎంతవున్నావ్యవహారజ్ఞానంతక్కువ వారు వ్యవసాయదారులేగాని వ్యవహర్తలు గాదు! జై అంధ్ర!!

— కౌశిక

రాష్ట్ర రాజకీయ రంగం

మంత్రి వర్గ 'విస్తరణ'కు ప్రతిబంధకాలు

(ప్రత్యేక రాజకీయ విలేకరి)

కాంగ్రెసులోని రెండు వర్గాల మధ్యారాజీకుదిరి, ఆంధ్రప్రదేశ్ శాసన సభల కాంగ్రెసు పక్ష కార్యవర్గం ఎన్నిక జరిగి పదిరోజులైంది రాజీకి సంబంధించిన మంత్రివర్గ విస్తరణ వ్యవహారం ఇంకా వ్యవహారంగానే వుంటున్నది. రద్దుఅయిన యానిటిఫ్రంటు నుంచి ముగ్గురిని, శ్రీ పళ్ళంరాజు స్థానంలో వారి అభిమతం ప్రకారం ఒకర్ని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రులుగా నియమించవలసి వుంటుంది.

యానిటి ఫ్రంటునుంచి మంత్రులు కావలసిన ముగ్గురి పేర్లను ఆరిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూచించాలి శ్రీ పళ్ళంరాజు రాజీనామా వల ఏర్పడిన ఖాళీకి శ్రీ సంజీవయ్య. శ్రీ పళ్ళంరాజు కలిసి అభ్యర్థిని నిర్ణయించాలి విద్యాశాఖ, రవాణాశాఖ మంత్రి శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావు రాజీనామా వ్యవహారం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తిరిగివచ్చిన తర్వాత పరిశీలనకు వస్తుంది. శ్రీ నెహ్రూ కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశంనుంచి తిరిగి వచ్చారు కాబటి ఈ వారంలో ఈ వ్యవహారం పరిష్కారం కావచ్చును.

స్థానాలపై రాజీ వ్యక్తులపై భిన్నాభిప్రాయాలు

మంత్రివర్గ విస్తరణ విషయం విచారిస్తే స్థానాలపై రాజీ కుదిరిందిగాని, ఆస్థానాలను ఎవరు అలంకరించాలన్న విషయం మీద అంగీకారం కుదరలేదు. రద్దయిన యానిటి ఫ్రంటునుంచి ముగ్గురినియమించాలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంతవరకూ ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్యకు సూచించలేదని, అందువల్ల యానిటి ఫ్రంట్‌లో విభేదాలు తలత్రిప్పనివని ప్రచారం ప్రారంభమైందని అంటున్నారు.

యానిటిఫ్రంటు తరఫున మాజీ మంత్రులు శ్రీ జె. వి. నర్సింగరావు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ వి. సి. సుబ్బారెడ్డి మంత్రులౌతారని 12 వ తేదీనే రాజధాని రాజకీయ వర్గాల్లో ప్రచారం అవుతూవుంది. అలాగే శ్రీ పళ్ళంరాజు స్థానాన్ని శాసన సభ మాజీ సభాపతి శ్రీ రొక్కం లక్ష్మీనరసింహుండొర మంత్రి అవుతారనీఈ నలుగురి ప్రమాణ స్వీకారం మంత్రివర్గ విస్తరణకు కేంద్రపార్లమెంటరీ బోర్డు ఆమోదం లభించగానే జరుగుతుందనీ అన్నారు.

కొలహరణంవల్ల కొత్త సమస్యలు

ఈ పదిరోజుల్లోనూ నలుగురు కొత్త మంత్రులు ఎవరు అనే విషయం మీద ఊహాగానం విపరీతంగా జరిగింది. యానిటిఫ్రంటు వారి మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడినవని, డాక్టర్ యం. చెన్నారెడ్డి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్, శ్రీ యం ఆర్. అప్పారావు కూడా "పరుగు"లో వున్నారని అందువల్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రికి మూడు పేర్లను ఇవ్వలేకపోయినారని అంటున్నారు. అయితే శ్రీ యం. ఆర్. అప్పారావును ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షపదవికినియమిస్తారనేవుకారు కూడా ఒకటి వుంది. నియామకం జరిగి పోయిందని కూడా కొందరంటున్నారు. ఈవార్తఅంత విశ్వసింపతగిందిగా కన్పించదు. కారణం ఒక్కటే. ఉపాధ్యక్ష పదవికి మూడు పేర్లను సూచించేందుకు డాక్టర్ లక్ష్మణ స్వామి మొదలియార్ ప్రభృతులు ముగ్గురితో ఒక సంఘాన్ని నియమించారు. ఈ సంఘం వారు అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు ముగ్గురు పేర్లను సూచించగా గవర్నరు అందులో ఒకర్ని ఉపాధ్యక్ష పదవికి నియమించాలి.

గవర్నరు విశ్వకళాపరిషత్తు అధ్యక్షుడు

ఆని యామకాన్ని గవర్నరు ముఖ్య మంత్రిని సంప్రతించక చేయవచ్చునా? ముఖ్యమంత్రిని సంప్రతించి, వారి సలహాపై ఉపాధ్యక్షునినియమించే పక్షంలో శ్రీ సంజీవయ్య యానిటిఫ్రంటుకు చెంది, శ్రీపి వి.జి రాజుకుఅత్యంత సన్నిహితంగావున్న శ్రీయం.ఆర్. అప్పారావును సూచించావుంటారా? ఈ ప్రశ్నకు సమాధానం దొరకటంలేదు.

అయితే శ్రీ భీమ్‌సేన్ సచార్ గవర్నరు హోదాలోగాక విశ్వకళాపరిషత్తుఅధ్యక్షుని హోదాలో శ్రీ యం. ఆర్. అప్పారావును నియమించవుంటే ముఖ్యమంత్రితో సలహా పడవలసిన అవసరం వుండదు. శ్రీ యం. ఆర్. అప్పారావు కాంగ్రెస్ రాజకీయ వివాదాల్లో చిక్కుకున్న వ్యక్తి అయినందు వల్ల శ్రీ భీమసేన్‌సచార్ ముఖ్యమంత్రిని లాంఛనంగా అయినా సంప్రతించి యుండవచ్చును.

ఒకరు తగ్గినా తగ్గినట్టే

ప్రస్తుతం ప్రశాంతమైన వార్తకు ఆధారం వుంది. శ్రీ అప్పారావును ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్ష పదవికి నియమించి వుంటే, అంతవరకూ శ్రీ బ్రహ్మానందరెడ్డి పని తేలిక అవుతుంది. చల్లపల్లిరాజా, చెన్నారెడ్డి, తిమ్మారెడ్డి జె. వి. నరసింగరావు గార్ల నుంచి ముగ్గుర్ని ఎన్నుకోవలసి వుంటుంది. చల్లపల్లి రాజా చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి గార్లను నియమించాలని కొందరి వాదం. సుబ్బారెడ్డి, తిమ్మారెడ్డి నర్సింగరావు గార్లను నియమించాలని కొందరి వాదం. ఈ ముగ్గురి నియామకంలో ఏకాభిప్రాయం కుదరని పక్షంలో యానిటి ఫ్రంట్ నాయకుల మధ్య విభేదాలు తీవ్రమై కాంగ్రెస్‌లో తిరిగి రెండువర్గాలు ఏర్పడే ప్రమాదం వుంది. కానియానిటి ఫ్రంటులోని అధిక సంఖ్యాకులు శ్రీ సుబ్బారెడ్డి శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ నర్సింగరావు, గార్ల నియామకానికే సుముఖంగా వున్నట్లు కన్పిస్తుంది. తెలంగాణా ప్రాంతంలో డాక్టర్ శ్రీచెన్నారెడ్డికి హెచ్చుమంది అనుకూలం అని అంటున్నారు.

12 వ తేదీనే మంత్రివర్గ విస్తరణ పూర్తికావలసింది

12 వ తేదీన కాంగ్రెస్ పక్ష కార్యవర్గ ఎన్నిక జరిగిన వెంటనే మంత్రివర్గ విస్తరణకూడా పూర్తి అయివుంటే ఈ పరిణామాలు నివార్యమై వుండేవి. కాలహరణానికికారకులుఎవరైనావారి విధానం వల్ల కుదిరిన రాజీ నిరర్థకం అవుతున్నది. ఇదంతా చూచి పార్లమెంటరీ బోర్డు అసలుమంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వకపోవచ్చును. పార్లమెంటరీబోర్డుచే ఆ నిర్ణయం చేయించడానికి కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా, శ్రీ పట్టాభిరామారావు రాజీనామా వ్యవహారం ఒక కొత్త సమస్యను తెచ్చిపెడుతున్నది. వారి రాజీనామాను అంగీకరించమని ప్రధాన మంత్రి శ్రీనెహ్రూ ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్యకు సలహా ఇస్తే, ఆ ఖాళీలో ఎవర్ని నియమిస్తారనేఊహాగానం బయల్దేరింది. కాని ఆ ఖాళీని భర్తీ చేయడానికి పార్లమెంటరీ బోర్డు అంగీకరించదని, వారి రాజీనామావల్ల కొత్త మంత్రులను చేర్చి, మంత్రుల సంఖ్య 15 అవుతుందనీ, అప్పుడా సంఖ్య మొదట శ్రీ సంజీవయ్య అనుమతి పొందిన సంఖ్యకు సరిగ్గా వుందనీ అంటున్నారు. కాని పట్టాభిరామారావుగారి స్థానంలో ఎవరు అన్న విషయం మీద ఊహాగానం మాత్రం సాగుతూవుంటుంది.

జనవాణి

ఎలూరులో కుష్ఠు రోగుల బెడద

అయ్యా,

ఏలూరు పట్టణంలో వానాటికి కుష్ఠురోగుల సంఖ్యపెరుగుతూవుంది. ఈ కుష్ఠురోగులంతా రెండుమూడు జట్లుగా ఏర్పడి ప్రతిరోజూ ఏలూరు పురవీధుల్లో తిరుగుతూ భిక్షాటన చేస్తుంటారు.

వీరిలో చాలామందికి కుష్ఠురోగం బాగా జీర్ణించి కాళ్ళవెంట, చేతుల వెంట చీము కారుతూ వుంటుంది. ఈ బిచ్చగాళ్ళు "కుష్ఠురోగులకు ధర్మం చేయండి" అని నల్లని గుడ్డపై తెల్లని అక్షరాలతో వ్రాసివున్నఒక పెద్ద బోర్డును పట్టుకొని పాటలు పాడుకుంటూ జన సమ్మర్దం ఎక్కువగా వున్న రోడ్లవెంట అందరిని

ఆంధ్రలో సైకిల్ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర విముఖత

—:(o):—

ఇప్పటికే అవసరాలకు మించి తయారవుతున్నట్లు వివరణ

మేనెలాఖరులోగా బంజర్లపంపిణీపూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

వచ్చే మే నెలాఖరులోగ బంజరుభూముల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయవలసినదిగా ప్రభుత్వం జిల్లాకలెక్టర్లందరికి ఉత్తర్వులు జారీచేసినదని రాష్ట్ర శాసనసభలో లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మన్ నేడు చెప్పారు.

శ్రీ ఎం. రాజారాం ప్రశ్నకు ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డికి బదులుగా సమాధానం చెబుతున్న శ్రీ లక్ష్మణ్ భద్రాచలం డివిజన్‌పంటి ఏజెన్సీ ప్రాంతాలకు కొత్తవిధానం వర్తించదని అన్నారు. ఈ ప్రాంతాలలో భూములకేటాయింపు సమస్యను ఎప్పుడూ ప్రత్యేకసమస్యగానే పరిగణిస్తూ రావటం జరిగిందని గిరిజనుల ప్రయోజనాల రక్షణే ఈ ప్రత్యేక విధానం లక్ష్యమని, ఇందు నిమిత్తం ప్రత్యేక నిబంధనలు కూడా రూపొందించబడ్డాయని అయన అన్నారు

సైకిల్ ఫ్యాక్టరీ స్థాపించే ఆలోచనలేదు

రాష్ట్రంలో సైకిల్ ఫ్యాక్టరీని స్థాపించే పథకం ఏదీ ప్రభుత్వంవద్ద లేదని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శ్రీ పి. గున్నయ్యకు సమాధానమిస్తూ చెప్పారు.కలకత్తాకు చెందిన ఒక సంస్థ లైసన్సుకోసం దరఖాస్తు పెట్టినమాట నిజమేనని అయితే దేశంలో ఇదివరకే సైకిళ్ళ ఉత్పత్తి అవసరాలను అధిగమించిపోయింది గనుక కలకత్తా వారు ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీని స్థాపించవలసిన అవసరంలేదనే అభిప్రాయంతో భారత ప్రభుత్వం ఆ దరఖాస్తును మంజూరు చేయలేదని అయన వివరించారు. సంవత్సరానికి 6,000 ల సైకిళ్ళను తయారుచేసే సైకిళ్ళ ఫ్యాక్టరీని మన రాష్ట్రంలో స్థాపించాలని కలకత్తా సంస్థ దరఖాస్తు పెట్టుకున్నది

శ్రీకాకుళంలో గాని రాష్ట్రంలోని మరే ఇతర జిల్లాలోగాని జనవనారమిల్లును స్థాపించే పథకం ఏదీలేదని కూడా ముఖ్యమంత్రి అయనకు తెలిపారు.

సరే సిబ్బంది స్కేళ్లు

1958 నవంబరు 1 వ తేదీనుండి ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో పని చేస్తున్న సర్వే పార్టీ సిబ్బందికి సమాన స్కేళ్లను మంజూరు చేయటం జరిగిందని శ్రీ ధర్మ భిక్షం ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి తరపున సమాధానం వచ్చింది. శ్రీయుతులు పి. సుబ్బారావు, కె. శంకరయ్య సమ్మె చేస్తానని బెదిరించినందుకు, క్రమశిక్షణను పాటించనందుకు ఉద్యోగంలోనుండి తీసిన మాట వాస్తవమే. వారు ప్రాయోపవేశం కూడా చేశారు. నిబంధనల ననుసరించి వీరిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనే విషయాన్ని సెటిల్మెంటు డైరెక్టరు పరిశీలిస్తున్నారు.

రామప్ప చెరువు మరమ్మతులు: ఆకేరు నదిపై ఆనకట్ట

రామప్ప చెరువుక్రింద పక్క మాటు, వానమాటు నిర్మించే పథకాలు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాదు తాలూకాలోని ఆకేరు నదిపై ఆనకట్ట నిర్మించడానికి తగిన స్థలం చూసే పరిశీలనలు ప్రారంభదశలో ఉన్నాయి. జయపూరు గ్రామం దగ్గర ఈ ఆనకట్ట నిర్మించరాదని కొన్ని అభ్యంతరాలు అందాయి. ఈ వివరాలు శ్రీ ఎస్ వి. కె. ప్రసాద్ ప్రశ్నకు సమాధానం చెపుతూ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తెలియజేశారు.

మూసీప్రాజెక్టు

1959-60 సంవత్సరంలో మూసీ ప్రాజెక్టుక్రింద 5,975 ఎకరాల భూమి సాగైందని, సరఫరా అయిన నీటి వినియోగం సంపూర్ణంగా జరిగిందని శ్రీ వి. విశ్వేశ్వరరావుకు పబ్లిక్ వర్క్సుమంత్రి తెలియజేశారు.

డీలక్సు బస్సురేట్లు: కొత్తబస్సులు

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రశ్నకు సమాధానంచెపుతూ రవాణా మంత్రి శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు. హైదరాబాదు-విజయవాడ, హైదరాబాదు-గుంటూరు, హైదరాబాదు-అదిలాబాదు రోడ్లపై నడుస్తున్న డీలక్సుబస్సుల రేట్లు నపైసలనుండి రు. 75 నపైసలకు తగ్గించారని, యీ రేట్లలో ఉన్న అక్రమాలను కార్పొరేషను దృష్టికి తేవడం జరిగిందని తెలియజేశారు

1960-61 లో కార్పొరేషను మరో 500 ల కొత్త బస్సులను సంపాదించనున్నదని, అందులో పదిబస్సులను కరీంనగరం డిపోకు సరఫరా చేస్తామని కూడా రవాణామంత్రి, శ్రీ పి. చొక్కారావుకు సమాధానం చెపుతూ తెలియజేశారు

ఉపాధ్యాయుల బదిలీలు

జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితుల అధ్యక్షులు చేసే ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వానికి అజమాయిషీ లేదని శ్రీ ఎస్. కాశిరెడ్డికి సమాధానం చెపుతూ ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటించారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు

అన్ని బ్లాకు ప్రాంతాలకు ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పడేవరకు, అంతవరకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఉన్న చోట మరొకదాన్ని నెలకొల్పడం ప్రభుత్వవిధానం కాదని ప్రణాళికా మంత్రి శ్రీ పి పార్థసారధికి స్పష్టం చేశారు.

ఏతాము పద్ధతి నీటిపారుదల

అలగునూరులో అమలు

కరీంనగరం జిల్లాలోని అలగునూరులో ఏతాము పద్ధతి నీటిపారుదల పథకాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం తలపెట్టిందని ఉపముఖ్యమంత్రికి బదులుగా సమాధానం చెపుతూ ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెలియ జేశారు. శ్రీ పి చొక్కారావుకు సమాధానం చెపుతూ అయన ఈ పథకం వల్ల 190 కుటుంబాలకు చెందిన 450 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందని, ఏ పరతులపై నీరు సరఫరా చేయాలో ఆ వివరాలు ఇంకా సిద్ధం అవుతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే అప్పును వినియోగించి రైతులు అవసరమైనయంత్రాలను కొన్నతరువాత నీటి సరఫరా జరుగుతుందని అయన వివరించారు.

పంపాడుగ్రామంలో మంజీరాపై మరొకపథకం

జహీరాబాదు తాలూకాలోని పంపాడు గ్రామంవద్ద మంజీరా నదిపై ఏతాము పద్ధతి నీటిపారుదల పథకం లాభదాయకంగానే ఉంటుందని పరిశీలన వల్ల తేలినట్లు ప్రణాళికామంత్రి శ్రీ ఎం భాగారెడ్డికి తెలియచేశారు అయితే దేవనూరు ప్రాజెక్టు క్రింద ఆ ప్రాంతం వస్తుంది కనుక ఆ పథకాన్ని చేపట్టడం సాధ్యపడలేదని అయన అన్నారు ఇప్పుడు దేవనూరుప్రాజెక్టును పరిమించుకోవడం జరిగిందికనుక ఏతాము నీటి పారుదల పథకాన్ని పునఃపరిశీలించవలసిఉన్నది చిక్కుర్తి, హుస్సేన్‌నగర్, చల్కి ఖాంజాందపూర్, ఇటికపల్లి గ్రామాల వద్ద ప్రాథమిక పరిశీలనలుజరిగాయి జన్వాడవద్ద పరిశీలనలేవీ జరగవు.

ఏతాము పద్ధతి నీటి పారుదల అత్యంత ప్రయోజనకరమైన నీటి పారుదల విధానం ముఖ్యంగా బృహత్తర నీటి పారుదల పథకాలు చేపట్టడానికి వీలుకాని ప్రాంతాలలో ఈ పద్ధతి నీటి పారుదల అత్యంత ప్రాముఖ్యత వహించగలదని ప్రణాళికా మంత్రి వివరించారు తమ తమ ప్రాంతాలలో ఉన్న చెరువులు, తటాకాలు, నదులు, కాల్వలపై జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులు తమకు తామై ప్రాథమిక పరిశీలనలు జరపవచ్చుననీ, మరింత సవివరమైన పరిశీలనలు అవసరమైతే ప్రభుత్వం సహాయాన్ని అభ్యర్థించ వచ్చునని అయన అన్నారు.

సహకార బ్యాంకుల సిబ్బంది వేతనాలు

అవసరమని భావిస్తే సహకార బ్యాంకులు తమ సిబ్బందివేతనాలను పెంచవచ్చుననీ, ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి లేదని సహకారశాఖామాత్యులు శ్రీ కె. చంద్రమౌళి, శ్రీ ఎస్. కాశిరెడ్డికి తెలియజేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఆరు సహకార శిక్షణ సంస్థలుఉండగా అదనంగా మరికొన్ని సంస్థలను ప్రారంభించే ప్రతిపాదనేదీ ప్రభుత్వంవద్ద లేదని అయన స్పష్టీకరించారు.

శాసనసభ్యుల వసతిగృహం

ఆసుపత్రి డాక్టరుకు లంచం

హైదరాబాద్‌లోని శాసనసభ్యుల వసతిగృహాలలోనిఆసుపత్రి ఆరోగ్య శాఖాధికారిశ్రీబనవమానయ్యకూతురు వద్ద 10నయాపైసలు, మరదలువద్ద నాలుగణాల లంచం అడిగినట్లు సభ్యుడుఆరోపించాడనీ, అయితే తమ ఆరోపణను విరమించుకున్నందున ఈ విషయమై విచారణ జరపవలసిందిగా చేసిన ఉత్తరువుపై చర్య తీసుకోవడం జరగలేదని ఆరోగ్య మంత్రి శ్రీ పి వి జి. రాజు, శ్రీ బనవమానయ్యకు తెలియజేశారు.

పరిపాలకసిబ్బందికి వ్యతిరేకంగా సభ్యులు ఇటువంటి 'చౌకబారు'ఆరోపణలుచేయకుండా రక్షణకల్పించాలని మంత్రి సభాపతిని అభ్యర్థించారు. టి. బి. సీళ్ళ అమ్మకం ఉద్యమానికి తోడ్పడవలసిందిగా మాత్రమే సభ్యులను కోరడం జరుగుతుంది. ఈ వ్యవహారంలో ఏమాత్రం గౌరవప్రదమైందికాదని అయన అన్నారు.

విద్యార్థి వసతిగృహాల విరాళాల హెచ్చింపు

ప్రభుత్వ సహాయం పొందుతున్న విద్యార్థి వసతి గృహాలకిచ్చే విరాళాలను తలసరి రు. 15 నుండి రు. 20కి పెంచాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించిన మీదట త్రోసిపుచ్చిందని సాంఘిక సంక్షేమమంత్రికి బదులుగా సమాధానం చెపుతూ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ స్పష్టం చేశారు.

ఈ ప్రతిపాదనను ఆమోదించినట్లయితే ప్రభుత్వానికి సంవత్సరానికి రు. 10 లక్షల మొత్తం అదనంగా వ్యయం చేయవలసిన అవసరం కలుగుతుందని అయన శ్రీ ఎం. రాజా ప్రశ్నకు సమాధానం చెపుతూ వివరించారు.

ప్రభుత్వ డిసిలరీలలో పని చేస్తున్న మినిస్టీరియల్ సిబ్బంది వేతనాలను పెంచడం జరిగిందని అయన వావిలాల గోపాలకృష్ణయ్యకు తెలిపారు.

బార్‌కౌన్సిల్ అధ్యక్షునికి విందు

తెనాలి, మార్చి 20

తెనాలి న్యాయవాదులు కొంతమంది, ఈ మధ్య ఎన్నికలలో బార్ కౌన్సిలుకు ఎన్నికైన తెనాలి న్యాయవాది సంఘాధ్యక్షుడు శ్రీ చింతమనేని శివరామయ్య చౌదరి గారి గౌరవార్థం ఇటీవల అల్పాహార విందు జరిపారు

అభివందన సభకు శ్రీ కోపల్లె నారాయణరావుగారిధ్యక్షత వహించారు. శ్రీయుతులు లక్కరాజు సుబ్బారావు, పరుచూరు వెంకటసుబ్బారావు అన్నంరాజు వెంకటేశ్వరరావు, మాదవపెద్ది నాగభూషణం గారలు ప్రసంగించారు శివరామయ్య గారు సముచితరీతిని సమాధానం చెప్పారు

న్యాయవాద సంఘ కార్యధర్శి శ్రీ దాసరి రాజేశ్వరరావు గారు వందన సమర్పణచేశారు.

స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

హనుమాన్ జంక్షన్‌లో

(ఆంధ్రభూమి విలేకరి)

హనుమాన్ జంక్షన్, మార్చి 20

ఈ నెల 22 వ తేదీన గన్నవరంలోనే స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఒకరుగగలదని, హనుమాన్ జంక్షన్‌స్వతంత్రపార్టీఅభిమానకార్యదర్శి శ్రీ ఎ. వీరభద్రయ్యగారు తెలుపుతున్నారు. ఈ సమావేశంలో శ్రీ తేళ్ల కృష్ణమ్మగారు పాల్గొంటారు. ప్రతినిధులుసాయంత్రం 2 1/2 గంటలకి రావలసినదిగా కార్యదర్శి కోరుతున్నారు.

జగద్గురు శంకరాచార్య

గుంటూరుకు 24న రాక

గుంటూరు, మార్చి 20

జగద్గురు శంకరాచార్య యీ నెల 24న ఇక్కడికి రానున్నారు. వారికి ఘనసన్మానం చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఊరేగింపుతో వారిని నగరవీధులగుండా తోడ్కొని వెళ్లుతారు.

ఈ ఏర్పాట్లన్నీ చేయటానికి శ్రీ ఎడవల్లి రామారావు అధ్యక్షుడుగా ఒక అహ్వాన సంఘం ఏర్పడింది.

శ్రీయుతులు దేవరాజు రామమంత్రి రావు, పోలిశెట్టి సోమసుందరం, డాక్టర్ కె. వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగను, శ్రీ వినపాముల సీతారామయ్య ప్రధాన కార్యదర్శిగాను, శ్రీయుతులు డి వెంకటేశ్వరరావు, జె సీతారామశాస్త్రి, రేగం అంజనేయులు సహాయ కార్యదర్శులుగాను యీ అహ్వాన సంఘానికి ఎన్నుకోబడ్డారు

బ్రాడీపేటలో వీరికి స్వాగతమిచ్చేందుకుశ్రీఅక్కిన ప్రగడ లక్ష్మీనారాయణరావు అధ్యక్షుడుగను, శ్రీ పురాణం రామలింగశాస్త్రి కార్యదర్శిగను మరొక అహ్వాన సంఘం ఏర్పడింది. 24 సాయంకాలం బ్రాడీపేటలోని శ్రీ ఓంకార్ క్షేత్రం నుంచి ఊరేగింపు ప్రారంభమవుతుంది.

ఎరువుల పంపిణీకి మార్గాల అన్వేషణ

—:(o):—

అమూలాగ్రంగా పరిశీలన జరుపుతున్నట్టు శాసన సభలో మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

రాష్ట్రంలోఎరువుల పంపిణీకి ఉత్తమ మార్గం ఏదనే విషయంపై ప్రభుత్వం తిరిగి అమూలాగ్రంగా పరిశీలన జరుపుతున్నదని శాసన సభలో ప్రణాళికా, సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు వెల్లడించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ రంగారెడ్డి వివిధ పంచాయతీ సమితులలోని బ్లాకు, నాన్ బ్లాక్ ప్రాంతాలలో ప్రస్తుతం ఎరువులను పంపిణీ చేస్తున్న సహకార సంఘాలు ప్రజల అవసరాలను తీర్చగలగటం లేదని భావించిన పక్షంలో కొత్తగా మరికొన్ని సహకార సంఘాలకు ఎరువులు సరఫరా చేయటానికి అన్ని జిల్లా పరిషత్తులకు పంచాయతీ సమితులకు అధికారాలు ఇవ్వబడ్డాయని అన్నారు

స్థానిక సహకార సంఘాలు ఎరువుల వర్తకం చేయటంలో సిద్ధాంత రీత్యాతప్పేమీలేదనిఆయనఅన్నారు అయినప్పటికీ ప్రభుత్వశాఖ ద్వారా పంపిణీచేయటంమంచిదా లేక ప్రస్తుత పద్ధతినే అమలులో ఉంచాలా అనే విషయం పరిశీలన జరుపుతున్నట్టు అయన చెప్పారు.

సరఫరాలు తగిన రీతిగా లేని కారణంచేత చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతంలో రైతులకు ఫాక్టరీల ద్వారా ఎరువులు సరఫరా చేయగలస్థితిలో ప్రభుత్వంలేదని మంత్రి ఒక సభ్యునికి చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ వర్షాలులేని కారణంచేత జోగిపేటలో ఉన్న ఎరువులు ఉపయోగించబడకుండా నిల్వ ఉన్నందున ఆ పంచాయతీ సమితి అధ్యక్షుడు 100 బస్తాల అమ్మోనియం సల్ఫేట్‌ను పాపంపేటకు పంపిన మాట నిజమేనని మంత్రి మరో ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

సిరిసిల్లసొసైటీనిధుల దుర్వినియోగం

శాసనసభలో సహకార మంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 20

సిరిసిల్ల సహకార మార్కెటింగ్ సంఘం రూ. 15,000 లను దుర్వినియోగంచేసిన విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, సహకార శాఖా మంత్రి శ్రీ కె. చంద్రమౌళి నేడు శాసన సభలో వెల్లడించారు.

శ్రీయుతులు సి హెచ్. రాజేశ్వరరావు, ఆనందరావులు ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకొని మంత్రిపై విధంగా ప్రకటనచేశారు

సిరిసిల్ల సహకార సంఘ సభ్యులు గత సంవత్సరం సెప్టెంబరు నెల 25 వ తేది సమావేశమై సంఘ డబ్బును దుర్వినియోగం చేసిన విషయమై దర్యాప్తు చేయవలసిందిగా కోరటంవల్ల, సహకార సంఘాల అధికారి దర్యాప్తు జరిపి రూ 14985-26 లను సంఘ లెక్కలలో చేర్చనందున సంఘ అధ్యక్షుడు శ్రీ హనుమంతరావుపైన, సోర్‌కీపర్ అకౌంటెంట్లపైన చర్య తీసుకోవలసిందిగా తన నివేదికలో కోరారు.

ఈ నివేదికను పరిశీలించిన, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, సంఘ కార్యదర్శిపై కూడా చర్య తీసుకోవలసిందిగా సూచించారు.

ఈ కేసును త్వరితగతిని దర్యాప్తు చేసేందుకై ప్రభుత్వం, "పబ్లిక్ ప్రాసిక్యూటర్" ను కోరిందని కూడా మంత్రి వెల్లడించారు.

నాయీ బ్రాహ్మణ సంఘ సమావేశం

ఏలూరు, మార్చి 20

ఏలూరు పట్టణ క్షౌరశాలలవారు ఇటీవల శ్రీ పసుమర్తి రాజారావు అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించిరి.

పట్టణనాయీ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి శ్రీ కోట రామారావు. ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీ కోటంరాజు రామారావుగార్ల అకాల మరణమునకు, భారత హూంశాఖా మాత్యులు శ్రీ గోవింద వల్లభ్ పంత్ గారి మరణమునకు సంతాప సానుభూతిని తెలియ జేశారు.

ఏలూరు పటణ క్షౌరశాలలపై విధిస్తున్న పన్నులకు 1959 లో రద్దు గావించి తిరిగి 1961 లో పన్నులను పెనాల్టీలతో వసూలు చేయ పూనుకొనుట చాల శోచనీయమని ఈ సమావేశంవారు భావిస్తూ ఏలూరు పురపాలక సంఘం వారు 1959 లో ఆమోదించిన తీర్మానము అమలు జరుప వలసినదిగా కోరుతూ తీర్మానించారు.

మాచ్‌ఖండ్ పడవ ప్రమాదం వివరాలు

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 20

గత ఫిబ్రవరి 10వ తేదిని మాచ్ ఖండ్ నదిని దాటుతున్న ఒక పడవ మునిగిపోయిన ఫలితంగా 28 మంది మరణించారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శాసనసభా వ్యవహార నిబంధనలలో 74వ నిబంధనక్రింద శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు ప్రతిపాదించిన తీర్మానాన్నిపురస్కరించుకొని వెల్లడించారు.

ఈ ప్రమాదంలో మరణించిన వారు ఏర్జాతెగకు చెందినవారనీ, ఒక ఉత్సవసందర్భంలో మన రాష్ట్రంలో ఉన్న పిందిపుట్ గ్రామానికి వీరు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించినదనీ అయన వివరించారు పడవలో ఉన్న 39 మందిలో 11 మంది ఈదుకుని ఒడ్డుకు చేరగలిగారనీ మృతులలో 14 మంది శవాలు మాత్రమే దొరికాయనీ, మిగిలినవి నది గర్భంలోని పొదలలో చిక్కుపడిపోవడమో మొసళ్ళకుచిక్కడమో జరిగి ఉంటుందనీ అయన అన్నారు

మునిగిపోయిన పడవ, మరణించిన ప్రయాణికులు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారేననీ, ఈ ప్రమాదం ఆంధ్ర జిల్లాలోనే జరిగినా, విచారణ జరిపే అధికారం కలిక్టరుకు ఉందో, లేదో స్పష్టం కాలేదనీ అయన అన్నారు. ఈ ప్రమాదంపై పోలీసు విచారణ జరుగుతున్నదని కూడా అయన అన్నారు.

ప్రయోజనం ఇవ్వని తీరిన కోరికలు

—:(o):—

లండన్ సమావేశంపై దక్షిణఆఫ్రికా ప్రధాని వ్యాఖ్య

లండన్, మార్చి 20

"కామన్వెల్తు నుంచి మమ్మల్ని బయటికి పంపించేయటానికి మా ప్రతి పక్షలు కోరినకోరిక సఫలమైంది కాని వారు ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు" అని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్ నిన్న లండన్ నుంచి వెళ్లిపోతూ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు

"దక్షిణాఫ్రికారిపబ్లిక్‌గారూపొందుతుంది. నేటి ప్రభుత్వమే, నేనే ప్రధానిగా నిలిచి తీరుతుంది శ్వేత జాతులకు, శ్వేతేతరులకు కూడా న్యాయం చేకూర్చటానికి, అందరికి సమాన అవకాశాలు, సుఖ సంపదలు కల్పించటానికి మేము ఇదివరకటి మాదిరిగానే ప్రయత్నిస్తాము.

దక్షిణాఫ్రికా, బ్రిటన్ ల మధ్య, ఇతర దేశాల మధ్య మిత్రత్వము, వ్యాపారము కొనసాగి ఉభయులకు ప్రయోజనకరి అవుతుంది" అని వెర్‌వోర్డ్ అన్నారు.

జాతివిచక్షణ పట్ల నిరసన

లండన్‌లో ఊరేగింపులు

లండన్, మార్చి 20

జాతి విచక్షణ వ్యతిరేక ఉద్యమాన్ని బలపరచేవారు 2 వేలమంది నిన్న ఒక ఊరేగింపు జరిపారు. గత మార్చి 21 న షార్ప్‌విల్‌లాంగాలోను జరిగిన కాల్పులలో మరణించిన 72 మంది ఆఫ్రికన్ల జ్ఞాపకార్థం యీ ఊరేగింపును ఏర్పాటు చేశారు.

హైడ్ పార్కురుంచి సుట్రఫాల్గర్ స్క్వేరుకు యీ ఊరేగింపు సాగి వెళ్లింది.

బ్రిటిష్ లిబరల్ పక్షనాయకుడు శ్రీ జొగ్రిమోండ్ యీ ఊరేగింపుకు నాయకత్వం వహించాడు. 'ఈషార్ప్‌విల్‌ను జ్ఞాపకముంచుకోండి' అనే నినాదంగల పతాకంతో యీ ఊరేగింపు జరిగింది.

సర్ అస్వాల్డ్ మోస్లీను నిరసిస్తూ ఉన్నినినాదాలుగల పతాకాలను కొని పోతున్న ఒక లారీ లోని అనేకులను పోలీసులు నిర్బంధించారు

ట్రఫాల్గర్ స్క్వేరులోని దక్షిణాఫ్రికా భవనం ఎదుట ఈ లారీ ఆగింది.

అటంకము పోలీసులపై అత్యాచారం, దురాక్రమణ అయుధాలుకల 30మందిపోలీసులు కేసులుపెట్టినట్లు చెప్పారు.

వీరంతా నేడు న్యాయస్థానంలో హాజరవుతారు.

ట్రఫాల్గర్ స్క్వేరు నుంచి యీ ప్రదర్శకులు వెళ్ళిపోగానే సుమారు వందమంది ప్రదర్శకులు యూనియన్ జాక్ పతాకాలతో 'బ్రిటన్‌ను తెల్లగా ఉంచండి' అనే నినాదాలతో థేమ్స్ ప్రక్కగా ఒకేలైనులో సాగివెళ్లారు.

దక్షిణాఫ్రికాలో అరుగురి అరెస్టు

జోహన్నెస్‌బర్గ్, మార్చి 20

కామన్వెల్తు సమావేశంలో పాల్గొని దక్షిణాఫ్రికా ప్రధాని స్వదేశానికి రావడానికి కొద్దిసేపు ముందు పోలీసులు అరుగురు ఆఫ్రికన్ రాజకీయ నాయకులను అరెస్టు చేశారు. కామన్వెల్తు సభ్యత్వ దరఖాస్తును డాక్టర్ వెర్‌వోర్డ్ ఉపసంహరించు కున్నందుకు గత సంవత్సరంజరిగిన షార్ప్‌విల్లీ కాల్పులకు నిరసన గాను ప్రదర్శనలు జరుపకుండాను ఈ అరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది. డాక్టర్ వెర్‌వోర్డ్ నిర్ణయానికి వ్యతిరేకంగా వివిధ నగరాలలో ప్రదర్శనలు సభలుజరపడానికి ప్రతిపక్షాల వారు సన్నాహాలుచేస్తున్నారు.

ఆఫ్రికన్ల అల్లర్లు

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

బులవాయో (ద. రొడీషియా) మార్చి 20

జాతీయ ప్రజాస్వామ్య పక్ష సమావేశానికి హాజరవటానికి వెళుతున్న 80 వేలమంది ఆఫ్రికన్లలో అల్లర్లు ప్రారంభం కాగా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది.

ఇద్దరు ఆఫ్రికన్ పోలీసులు, ఇద్దరు ఆఫ్రికన్ పౌరులు గాయపడ్డారని, పోలీసులపై రాళ్లు రువ్వారని మొదటగా చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

గొడ్డలితో కుటుంబ సభ్యులపై దాడి

చెవిటి, మూగా అల్లుని అట్టాయిత్యం

కలకత్తా, మార్చి 19

చెవిటి, మూగవాడైన ఒక అల్లుడు నిన్న గొడ్డలితో తన మామ కుటుంబంలోని సభ్యులందరిపైనా దాడి జరపగా ఒక బాలిక, 6 నెలల పసిబిడ ప్రాణాలు కోల్పోవటం, మరి నలుగురు గాయపడటం సంభవించినది. ఆ అల్లుని పోలీసులు నిర్బంధించారు

మామ, అత్త, భార్య, ఒక మరదలు గాయాలతో ఆస్పత్రిలో ఉన్నారు వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నది దాడి జరిపిన వ్యక్తిపసిబిడ్డ, మరో మరదలు ఆస్పత్రిలో చేర్చుకొన్న తర్వాత చనిపోయారు

ఈ అఘాయిత్యానికి కారణం తెలుసుకోటానికిగాను నగర పోలీసులు చెవిటి, మూగ వారి మనస్తత్వం తెలిసిన నిపుణుని సహాయాన్నిఅర్థించారు

గ్రామీణ భీమాపథకం

న్యూఢిల్లీ, మార్చి 20

గ్రామపంచాయితీల ద్వారా అమలుజరగవలసిన గ్రామీణ భీమాపథకం ఇంకా రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనలో ఉన్నదని అరిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నేడు లోకసభలో శ్రీ హెచ్ సి మాధుర్‌కు సమాధానం చెపుతూ ప్రకటించారు.

ఈ పథకాన్ని 20 సాముదాయకాభివృద్ధి బ్లాకులలో రాజస్థాన్ ప్రభుత్వం ఇదివరకే అమలుచేయ నారంభించిందనీ, ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆమె ప్రకటించారు.

ఈ పథకంవల్ల పంచాయితీల ఆదాయ మార్గాలు పెరుగుతాయి.

రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ పరికరాల కర్మాగారం

రాష్ట్రశాసనసభలో ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 20

రాష్ట్రంలో కుటుంబనియంత్రణ పరికరాల ఉత్పత్తి కర్మాగారాన్ని నెలకొల్పేందుకు కేంద్రప్రభుత్వమేగాక, దక్షిణ మండలంలోని ఇతరరాష్ట్రాలుగూడా అంగీకరించాయని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు వెల్లడించారు.

రాష్ట్ర శాసనసభలో, వైద్యం ఆరోగ్యశాఖల పద్దులపై జరిగిన చర్చకు జవాబుచెబుతూ పైవిధంగా వారు వెల్లడించారు

సోవియట్ సహాయంతో నెలకొల్పనున్న మందుల కర్మాగారం, భారత దేశంలో ప్రధాన కర్మాగారం కాగలదనీ, దాన్ని అనుసరించుకొని అనేక వైద్యోప పరిశ్రమలుగూడ ప్రారంభం కాగలవనీ శ్రీ రాజుగారు తెల్పారు.

వైద్యకళాశాల సీట్లలో మహిళలకు 30శాతం

హైదరాబాదు, మార్చి 20

వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని వైద్యకళాశాలలలో మహిళలకు కేటాయించే స్థానాలను, 20 శాతం నుంచి 30 శాతంకు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర శాసన సభలో వైద్య శాఖ పద్దుపై జరిగిన చర్చకు జవాబు చెబుతూ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రకటించారు.

వైద్యవృత్తికి స్త్రీలు తగిన వారనీ, యీ విషయాన్ని మనం ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిదని వారన్నారు.

కాంగో సంక్షోభానికి బెల్జియందే బాధ్యత

సమితి రాజీసంఘం వివరణ

న్యూయార్కు, మార్చి 20

కాంగోలో పూర్వం బెల్జియం అనుసరించిన విధానాలు. ప్రస్తుతం కొనసాగిస్తున్న జోక్యం కాంగో సంక్షోభానికి మూల కారణ మని సమితి రాజీ సంఘం తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నది.

కాంగో పార్లమెంటును తక్షణం సమావేశ పరచనట్లయితే ప్రస్తుత ప్రతిష్టంభన పరిష్కారం కాదనీ, ప్రస్తుతం కాంగో పార్లమెంటు సభ్యులు తమ భద్రత విషయంలో ఆందోళన చెందుతున్నందున వారి రక్షణకు సమితి తగు చర్యలు తీసుకొనాలనీ ఈ సంఘం సూచించింది.

గత సెప్టెంబర్ 5 వ తేదీ నుంచీ కాంగోలో వాస్తవానికి క్రమమైన ప్రభుత్వంలేదని, పట్టభద్రుల పాలక మండలి స్థానంలో ఇలియో ప్రభుత్వం ఏర్పడడం హర్షదాయకమైనా యీ ప్రభుత్వానికి పార్లమెంటు ఆమోదముద్రలేనంతకాలం అది చట్టబద్ధమైన ప్రభుత్వం కాజాలదని యీ సంఘం స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న తాత్కాలిక ప్రభుత్వం(ఇలియో ప్రభుత్వం)లో అన్ని రాజకీయదృక్పథాల వారికి ప్రాతినిధ్యం లేనట్లయితే పరిస్థితిని ఆ ప్రభుత్వం మెరుగు పరచజాలదని ఈ సంఘం పేర్కొన్నది. కాంగోనాయకుల సిఖరాగ్ర సమావేశం చేసిన నిర్ణయాలకు రాజ్యాంగ బద్ధత లేనందువల్ల పార్లమెంటు వాటిని ధృవపరచనిదే వాటికి ఎటువంటి ప్రతిపత్తి ఉండదని ఈ సంఘం పేర్కొన్నది.

ధరలు

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]
(ఫోన్: 4255)
100 కిలోగ్రాముల తూకంలో
సోమవారం, 20-3-1961

వన్నబియ్యం	65 00	75.00
వన్నబియ్యం కొ॥	59-00	65 00
ముతక బి॥	58 00	54.00
అక్కుళ్ళు (కొ॥)	55 00	58 00
అక్కుళ్ళు (పా॥)	57 00	60 00
19 నెంబరు బి॥	56 00	56 50
24 నెం బి॥	69 00	70 00
యస్.కె.కె బి॥	62.00	65 00
కుసుమ బి॥	56.00	60 00
డి బి.	60-00	61 00
కె. 12 బి॥	60-00	61 00
తెల్ల జొన్నలు	40-00	42.00
పట్టి జొన్నలు	29-00	34 00
పచ్చ జొ॥	34 25	35 00
వనుము	87.00	—
కందులు	41-50	42 00
ఎర్ర కందులు	37 00	38 00
పెసలు	54 00	58 00
మినుములు	58 00	54 50
పెనగలు	47-00	49 50
ఉలవలు	30 00	32.00
బెల్లం	28 00	40.00
మిర్చి	105 00	185.00
చింతపండు	64 00	70.00
ఉలిగడ్డ	18 00	17.00
గోధుమ	59-00	60 50
ఎర్ర గోధుమ	55 00	—
మక్క గోధుమ	58 00	60.00
కుసుమలు	56 00	57.50
నువ్వులు	140.00	160 00
ఇలాచిపలుకు	75 00	89-00
,, పెద్దది	124.00	125 00
ఆముదాలు	68.50	67.00
పత్తిగింజలు	34.50	36.00
నూనె 10 కి.గ్రా	22.62	22.75
పెద్ద కందిపప్పు	56 00	57.00
చిన్నకందిపప్పు	51.00	52.00
మినప పప్పు	72-00	73.00
పెసరపప్పు	73 00	75 00
పెసగ పప్పు	58 00	59 00
శిరిశెనగపప్పు	47.00	48.00
లంకపప్పు	43 00	44 00
ధనియాలు	88 00	100.00
ఇలాచికాయ	—	—

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు
సిద్దంబర్ బజార్
(ఫోన్: 5260)

బంగారం	142-00
[illegible]	142-33
[illegible] వంద తులాలకు	241-00
,, తు 1 కి	2-44
నవరసు	92 00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, మార్చి 20

వెండి (రెడి)	202.20
తాయిదా	204.90
బంగారం (రెడి)	121 60
వాయిదా	123 00
సావరిన్	95.00

ప్రతి రెడి (క్వింటల్‌దర)

బెంగాల్ బెకి రు.	229 00 263 00
ధోలరా	218 00 219 00
జరిల్లా	229 00 256 50
విజయాబోచ్	259-00 293.00

విదేశీ

కార్పాక్	1780 00 2150 00
మాడాస్	1425 00 2020-00
అమెరికా	1220 00 1225 00
,, (గుర్‌మిడ్లింగ్స్)	1220 00 1225 00

నూనెగింజలు (వాయిదా)

ఆముదాలు (మే)	179 00
అవిశె (మే)	37 81
పత్తి గింజలు (మే)	98 50

నూనె గింజలు (రెడీ)

వేరుపెనగ పెదవి	54.25
,, (నిజాం)	55 00
కోర మాండల్	56 00
అవిశె (పెదవి)	38 75
(చిన్నవి)	37-25
ఆముదాలు (మద్రాసు)	35 50
(పెదవి)	34 00
వేరుశనగ నూనె,, (రెడీ)	22 90
అవిసెనూనె (రెడీ)	19 20
ఆముదం మొదటి పటు	16 95
రెండవ రకం	16 65
కొబ్బరి నూనె	26 25
కర్పూరం (రెడీ)	19 75
లవంగాలు (,,)	270 00
మిరియాలు (,,)	204 00
పాదరసం (,,)	2400 00
రాగి (తుక్కు)	215 00
సీసం	71 00
తుత్తునాగం	181.00
తగరం	127-50
,, మార్చి	133-00
150 డి ఇటలీ	14-33
120 డి ,,	14-38
150 డి జపాను	16-80
120 డి ,,	15-15

Printed by K R Pattabhiram. B A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nandagopal. I.M.E.K. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

ప్రతి జిల్లాకూ అన్నిహంగులతో ఒక పశువైద్యశాల ఏర్పాటు

:(o):

విధానసభలో పద్దును ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 20

ప్రతి జిల్లాలోను అవసరమైనంత సిబ్బందికల ఒక పక్కా పశు వైద్యశాలను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినదని శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య నేడు ప్రకటించారు.

సభకు పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ అటవీ శాఖల పద్దులను ప్రతిపాదిస్తున్న ముఖ్యమంత్రిపై పక్కా వైద్యశాలలు కాక అదనంగా 15 చిన్న తరహా పశు వైద్యశాలలు, 15 గ్రామీణ పశు వైద్యశాలలు కూడా స్థాపించాలని సంకల్పించినట్టు చెప్పారు.

పశువైద్య శాస్త్రంలో పట్టభద్రులైన వారు అవసరమైనంత మంది లేని దృష్ట్యా హైదరాబాదులోని ఉస్మానియా పశువైద్య కళాశాలలో ప్రతిసంవత్సరం 30 మంది విద్యార్థులను అదనంగా చేర్చుకోటానికి ఏర్పాటు చేయబడ్డాయని, ఈ కళాశాలలో ఈ సంవత్సరం 90 మంది విద్యార్థులు చేర్చుకోబడ్డారని ఆయన అన్నారు.

1961-62 వ సంవత్సరంలో ఖర్చులకుగాను పశు సంవర్ధక సభకు 1,70,89,000 రూపాయలు అటవీ శాఖకు 1,10,28 800 రూపాయలు మత్స్యశాఖకు37,60 400రూపాయలు మంజూరు చేయవలసినదిగా ఆయన సభను కోరారు.

మూడో పంచవర్ష ప్రణాళిక క్రింద ఈ శాఖవారు ప్రధానమైన పెద తరహాపథకాలను చేపట్టవలసి ఉన్నదని ఇందుకుగాను శాస్త్రీయమైన పద్ధతులో అవసరమైన గణాంక సమాచారాన్ని సేకరించ వలసి ఉన్నదని ప్రత్యేకంగా ఈ పనికోసం ఒక గణాంక విభాగం ఉన్నపుడే ప్రధానమైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వీలు పడుతుందని, తదనుగుణంగా బడ్జెటులో అవసరమైన కేటాయింపు జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

జిల్లా వెటర్నరీ ఆఫీసర్లు తమ పనులను సామర్థ్యంతో నిర్వహించేందుకు వీలుగా అదనంగా గుమాస్తాలను సాంకేతిక సిబ్బందిని నియమించడం ద్వారా వారి కార్యాలయాల్లో ఉద్యోగుల సంఖ్యను పెంచడానికి తలపెట్టబడింది. అంతేకాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టంగా జరిపి సామర్థ్యాన్ని ఇనుమడింప జేయడానికి గాని కృష్ణా, గుంటూరు వంటివని ఎక్కువగా ఉండే జిల్లాలను రెండుగా విభజించడం కూడా అవసరమని తెలియ వచ్చింది. పశువైద్య సహాయం, పాడిపరిశ్రమ పశుసంతాభివృద్ధి-వీటికిగల ప్రాధాన్యాన్ని ప్రజలందరకూ తెలియజెప్పి ఉద్దేశంతో శాఖవారు ప్రచార విభాగాన్ని ఏర్పాటు చేయ దలిచారు. ఇందుకుగాను బడ్జెటులో అవసరమైన కేటాయింపు చేయబడిందని ఆయన అన్నారు.

ఆస్పత్రుల ఆవశ్యకత

పెద్ద తరహా పశువైద్య శాలలు విరివిగా స్థాపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇందు నిమిత్తం ఉదారంగా విరాళాలిస్తామని గూడా ప్రజలు ముందుకు వస్తున్నారు జిల్లా ముఖ్య కేంద్రాలలో ఒక గెజిటెడు పశు వైద్యాధికారిని అవసరమైన సిబ్బందిని నియమిస్తూ ఒక పక్కా పశువుల ఆస్పత్రిని నెలకొల్పాలని ప్రతిపాదించబడింది. తాలూకా స్థాయిలో ఒక పశువైద్య అసిస్టెంటు సర్జను, ఇతర సిబ్బంది వుండే ఒక చిన్న తరహా పశువైద్యాలయాన్ని బ్లాకు స్థాయిలో ఒక పశువైద్య, పశుగణ ఇనస్పెక్టరుతో, ఒక గ్రామీణ పశువైద్యశాలను సాపంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పశుగణ చికిత్సకు కావాల్సిన సదుపాయాలు సమకూర్చాలనే సంకల్పం. పైస్థాయినకు అనుగుణంగా 15 చిన్న తరహా పశు వైద్యశాలలు 15 గ్రామీణ పశు వైద్యశాలలు స్థాపించే ప్రతిపాదన వున్నది.

ఇందు నిమిత్తం 1961-62 లో 21.61.000 రూపాయలు కేటాయించబడినవి.

పశు వైద్య పట్టభద్రులకొంత ఇప్పటికి చాలాతీవ్రంగానే వున్నది. ఉస్మానియా పశువైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం 30 మందివౌవ్వన అదనంగా క్రొత్త విద్యార్థులనుచేర్చుకోటానికి ఏర్పాటు చేయబడ్డాయని ఆయన చెప్పారు.

పశుగణ రోగాలకు సంబంధించిన పరిశోధన కార్యం నిర్వహించడానికి రోగ పరిశోధనాధికారులు ఐదుగురు వున్నారు వీరిలో ఒకరు పశువులకు ఒకరు కోళ్లకు, ఒకరు గొర్రెలకు మేకలకు, ఒకరు పందులకు ఒకరు బాతులకు సంబంధించిన రోగాలను పరిశోధిస్తారని ఆయన చెప్పారు,

రైతులకు శిక్షణ

ప్రజలకు పశుగణ పరిపితులలోను, పాడి పరిశ్రమ పద్ధతిలోను సరికొత్త విజ్ఞానం కలుగచేయటానికిని, తమతమ పశుశాలలను పరిశుభ్రంగా నిర్వహించుకోవటం పట్ల ఉత్సాహం కలిగించడానికిని, అభివృద్ధిపరచ రైతులకు కోళ్ళపరిశ్రమ పశుపోషణ, పాడి పరిశ్రమలకు సంబంధించిన శిక్షణ యివ్వడానికి ప్రతిపాదించబడింది శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టయిపెండు ఇవ్వబడతాయి తృతీయప్రణాళికలో ప్రతిపాదించబడిన పెద్ద తరహా ప్రాజెక్టులు అమలు జరగడానికి సాంకేతికజ్ఞులు అవసరం. అందువల్ల వివిధ విషయాలలో ఉన్నత శిక్షణను ఇప్పించే ఏర్పాటు చేయబడినవి ఐ సి. ఆర్. చే ఆమోదింపబడిన కొత్త పథకాలను 1961-62 లో చేపట్టడానికికూడా అవసరమైన ఏర్పాటు చేయబడినది.

పశువైద్య విద్య పరిశోధన క్రింద 1961 62 సంవత్సరానికిగాను 15 16 000 రూపాయలు కేటాయించబడ్డాయి.

'ఇతర ఖర్చులు' క్రింద ఈ సంవత్సరంలో రూ. 17,08 000 క్రింద 1961-62 లో 22,16,000 రూపాయలు ప్రతిపాదింపబడింది.అందులోమిగిలిపోయిన రెండవ ప్రణాళిక పథకాలపై 5 89 లక్షలు మూడవ ప్రణాళిక కార్యక్రమాలపై 16 00 లక్షలు ఖర్చు చేయబడతాయి

1961-62 లో ప్రారంభించడానికి కృత్రిమ గర్భోత్పత్తి, పందనశ్యానికి చికిత్సచేయటానికి ప్రస్తుతం ఉన్న కేంద్రాల కార్యక్రమాలను విస్తరించాలని తలపెట్టబడింది. ఆబోతులను అధికంగా సేకరించడానికి, పాల ఉత్పత్తిని అధికం చేయడానికి రాష్ట్రంలో ప్రస్తుతమున్న పశుగణ క్షేత్రాలు మూడింటిని కట్టుదిట్టం చేయడానికి కూడా తలపెట్టబడింది

తెలంగాణాకు పశుగణ క్షేత్రం

పంబాయితీ సమితుల అధ్యక్షుల ప్రాంతీయ సమావేశంలో ప్రతి జిల్లాకు ఒక పశుగణ క్షేత్రాన్ని స్థాపించడానికి సిఫారసు చేయబడింది ప్రస్తుతం 11 జిల్లాలలోను 18 క్షేత్రాలున్నాయి. సిఫార్సుల ప్రకారం 9 జిల్లాలలో ఇంకా క్షేత్రాలు నెలకొల్పబడవలసి వున్నాయి 1961 62 లో తెలంగాణా ప్రాంతంలో ఒక పశుగణ క్షేత్రం ప్రారంభించడానికి తలపెట్టబడింది కోళ్ళు, గుర్రపు ఉత్పత్తిని అధికం చేసేటందుకు గాను 1961 62 లో 3 కేంద్రాలను పటిష్టం చేయటానికి ప్రతిపాదింప బడింది.

కోళ్ల మాంసం, గుర్రపు మొదలైనటువంటి పుష్టినిచ్చే ఆహారములను ఎక్కువ చేసేటందుకుగాను(అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి (ప్రపంచ ఆహారం. వ్యవసాయ సంస్థ) ప్రపంచ ఆరోగ్య సంస్థలతో డ్రాటు తో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు విస్తృత కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం మూడు సంవత్సరాలపాటు అమలులో ఉంటుంది. 1960 61లో యిది మొదలయింది.

రెండవ సంవత్సరపు కార్యక్రమాన్ని అమలు పరచుటకు తగిన కేటాయింపు 1961-62 సంవత్సరానికి చేయబడింది.

1961-62లో ఆంధ్ర ప్రాంతంలో కొత్తగా ఒక గొర్రెల పెంపకం కేంద్రంకూడ స్థాపించబడుతుంది. ప్రస్తుతం ఉన్న కేంద్రాల కార్యక్రమాలను విస్తరించాలని తలపెట్టబడింది. ఆబోతులను అధికంగా సేకరించడానికి, పాల ఉత్పత్తిని అధికం చేయడానికి రాష్ట్రంలో ప్రస్తుతమున్న పశుగణ క్షేత్రాలు మూడింటిని కట్టుదిట్టం చేయడానికి కూడా తలపెట్టబడింది

తెలంగాణాకు పశుగణ క్షేత్రం

పంబాయితీ సమితుల అధ్యక్షుల ప్రాంతీయ సమావేశంలో ప్రతి జిల్లాకు ఒక పశుగణ క్షేత్రాన్ని స్థాపించడానికి సిఫారసు చేయబడింది ప్రస్తుతం 11 జిల్లాలలోను 18 క్షేత్రాలున్నాయి. సిఫార్సుల ప్రకారం 9 జిల్లాలలో ఇంకా క్షేత్రాలు నెలకొల్పబడవలసి వున్నాయి 1961 62 లో తెలంగాణా ప్రాంతంలో ఒక పశుగణ క్షేత్రం ప్రారంభించడానికి తలపెట్టబడింది కోళ్ళు, గుర్రపు ఉత్పత్తిని అధికం చేసేటందుకు గాను 1961 62 లో 3 కేంద్రాలను పటిష్టం చేయటానికి ప్రతిపాదింప బడింది.

వివిధ విషయాలు :-

పశువులను పెంచే విషయంలో ఉత్సాహం కలిగించటానికి. శాస్త్రీయ పద్ధతుల్లో పశువులను పెంచటం మేపటం, నిర్వహించటం గురించిన విషయాలను ప్రజలకు చెప్పటం దుకు గాను రాజ్యంలోని వివిధ ముఖ్య కేంద్రాలలో పశుప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతున్నాయి ఈ ప్రదర్శనలు బహుళజనాదరణపొందాయి. రైతులు చాలాశ్రద్ధతో మీ ప్రదర్శనలలో పాలొంటున్నారు ఈ కార్యక్రమం నిమిత్తం 1961-62 సంవత్సరంలో 52,000 ఖర్చుపెట్టడానికి ప్రతిపాదింపబడింది స్థానిక పశుగణాభివృద్ధిని పెంచి ఉద్దేశంతో మేలుజాతి పశువులు పంపకం చేయబడుతున్నాయి. ఆంధ్రప్రాంతంలోవిటిని పొందే వ్యక్తులనుండి అసలు ధరలో సగం వసూలు చేయబడుతున్నాయి తెలంగాణాలో ఇవి ఉచితంగా పంపకం చేయబడుతున్నాయి ఈ పశువులకు ప్రజలనుండి మంచి గిరాకి ఉన్నది ఇప్పటినుండి అబోతులను దున్నలను రెండు ప్రాంతాల్లో కూడ సంవత్సరకు పరఫరా చేయ నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి గాను 4 లక్షలరూపాయలు ఖర్చు పెట్టాలని సంకల్పించారు.

సాధించిన అభివృద్ధి

రెండవ ప్రణాళికక్రింద 1960-61 లో సాధించబడిన అభివృద్ధి సంగ్రహంగా ఈ విధంగా ఉన్నదని ఆయన అన్నారు.

తిరుపతిలోని ఆంధ్ర పశు వైద్య కళాశాలలో 92మంది. వెటర్నరీ లైవ్‌స్టాక్ ఇనస్పెక్టర్ కోర్సుకు 100 మంది విద్యార్థులు చేర్చుకోబడ్డారు. ఈసంవత్సరములో 34 చిన్నతరహా పశువైద్యశాలలు, 37 మొదటి తరగతి పశువైద్య వైద్యశాలలు చికిత్సా కేంద్రాలు,

4 కోళ్ళ పరిశ్రమ విస్తరణ కేంద్రాలు.

4 ప్రాంతీయ కోళ్ళ పరిశ్రమ క్షేత్రాలు ప్రారంభించబడ్డాయి.

20 జిల్లాలలోను రెండవ పెద్ద వ్యాధి నిర్మూలనోద్యమం పూర్తయింది. 15 జిల్లాల్లో కూడా తదుపరి కార్యక్రమం పూర్తి చేయబడింది.

రెండవపెను వ్యాధి వ్యాపించకుండా రాష్ట్ర సరిహద్దులలో 4 గస్తీ కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి.

ఈకాలంలో 158 ఆబోతులు, 285 దున్నపోతులు, 170 మగ, ఆడ పందులు. 525 గొఱ్ఱెలు. 2000 కోడి పుంజులు, 660 కోడిపెట్టలు, 3000 గుర్రపు పంపకం చేయబడినవి మూడు పందుల అభివృద్ధి బ్లాకులు కూడ ప్రారంభించబడినవి.

రెండు రాష్ట్ర స్థాయి పశు ప్రదర్శనలు, 20 జిల్లా స్థాయి పశు ప్రదర్శనలు. ఒక రోజు మాత్రమే జరుపబడే 20 పశు ప్రదర్శనలు నిర్వహించబడినవి.

పశుగణాభివృద్ధి, పాడి పరిశ్రమ క్షేత్రాలు పటిష్టం చేయబడ్డాయి.

మూడు జిల్లా కోళ్ళపరిశ్రమ కేంద్రాలు, జిల్లా కేంద్రాలలోనిపశువైద్య అనుపత్రులలో నాలుగు క్లినికల్ లేబరేటరీలు ప్రారంభించబడ్డాయి.

లంబాడీల సంక్షేమంకోసం రెండు స్టాక్‌మెన్ కేంద్రాలను సాపించడం. 8 ఎద్దులను పంపకం చేయడం జరిగింది.

హైదరాబాదులోని పీరం ఇనస్టిట్యూటు వృద్ధి పరచబడింది.

14 అనుపత్రులకు శాశ్వత భవనాలు సమకూర్చబడినవి.

రెండు కేంద్రీకృత వీర్యసేకరణ కేంద్రాలు మూడు మిశ్రమ పశువుల క్షేత్రాలు ప్రారంభించబడినవి.

క్రొత్త పశుక్షేత్రాలను సాపించటానికిగల అవకాశాలను పరిశీలించటానికి వ్యవసాయదారిని బాతులకు తగిలే వ్యాధులను పరిశీలించేటందుకు ఒక ఆఫీసరును నియమించటం జరిగింది.

పశు గణాభివృద్ధి శాఖలో జాయింటు డైరెక్టరు పదవి మంజూరు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో చేప నూనె పరిశ్రమ కేంద్రం

:(o):

రాష్ట్ర విధానసభలో మత్స్యశాఖ పద్దును ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 20

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే, రు॥ 75.000 ల ఖర్చుతో, చేప నూనె పరిశ్రమ కేంద్రాన్ని నెలకొల్పేందుకు, ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసన సభలో వెల్లడించారు.

మత్స్యశాఖకు రు 89,46000 లను కేటాయించ వలసిందిగా ముఖ్యమంత్రి సభను కోరారు.

రాష్ట్ర తీరంలో "పాక్కు" చేపలు విరివిగా లభిస్తున్నందున, చేప నూనె పరిశ్రమ కేంద్ర స్థాపన అవసరం అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మరి 8 సమితులలో పోషక ఆహార పథకాన్ని ప్రవేశపెట్టేందుకై రు 97,000 లను కేటాయించినట్లు కూడా అయిన తెలియజేశారు.

ఈ పథకం క్రింద గర్భవతులకు బిడి పిల్లలకు ఉచితంగా పోషక ఆహారాన్ని పంచి పెడతారు

మత్స్యశాఖ పద్దును ప్రతిపాదిస్తూ భూ ప్రాంతంలో కనిసం మూడో వంతు అడవులను వృద్ధి పరచాలని భారత ప్రభుత్వం నిర్ణయించిన జాతీయ అటవీ విధానమని ముఖ్యమంత్రి చెప్పారు కాని ఆంధ్ర ప్రదేశ్‌లో భూ ప్రాంతంలో సుమారు 28 శాతంమాత్రమే అడవులక్రింద ఉంది జాతీయ అటవీ విధానంలో నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రంలో అడవుల క్రింద ఉన్న ప్రాంతాన్ని క్రమంగా ఎక్కువ చేయడానికై భారత ప్రభుత్వం వారు రూపొందించిన జాతీయ అటవీ విధానాన్ని అవలంబించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

అడవులను సంరక్షించి కాపాడడమే గాక సరిదైన అటవీ పెంపక పద్ధతులను ననుసరించి వాటి వినియోగంలోకి తీసుకొని రావటం రాష్ట్ర ప్రభుత్వం విధానమని ఆయన అన్నారు. డిపార్టుమెంటల్ పథకాలను అమలు పరచడంవల్ల అటవీ శాఖకు సాలీనా అదనంగా సుమారు 15 లక్షల ఆదాయం వచ్చింది.

అటవీ ఉత్పత్తి దిగుబడి తగ్గిపోకుండునట్లు చూడాలనే ప్రధాన మాత్రాన్ని పరిత్యజించకుండ అడవుల మూలంగా వచ్చే ఆదాయం పెరుగునట్లుచేయాలనిఉద్దేశిస్తున్నాం. 1961-62వ సంవత్సరానికి 2 85 కోట్ల ఆదాయం ఉంటుందని 1 41 కోట్ల మొత్తం ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

సాధించిన అభివృద్ధి

ద్వితీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో మూడోవంతు విస్తీర్ణంలో అడవులను సక్రమంగాను, శాస్త్రీయంగాను పెంచటానికి కార్యాచరణ పథకాలను రూపొందించేపని పూర్తిఅయిందని ముఖ్యమంత్రి చెప్పారు.

కృత్రిమంగా అడవులు పెంచటం ద్వారాను, చెట్టు చేమ నశించిన ప్రాంతాల్లో చెటునాటడం ద్వారాను, ఎక్కువ విలువైన జాతిచెట్లను పెంచుట ద్వారాను అటవీ సంపద విలువను పెంచడానికి ప్రభుత్వంవారు నిరంతర కృషి చేస్తున్నారు. ప్రయోగాత్మకంగా విదేశ చెట్లను పెంచటానికి ఏజన్సీ ప్రాంతాల్లోను, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోను (అనాసమిరియాలు) ప్రయత్నం జరిగింది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో 3,600 ఎకరాలలో టేకు తదితర జాతులను, 30,600 ఎకరాలలో వంటచెరకు (నర్సి, యూకలిప్టస్) జాతులను, 24,200 ఎకరాలలో జీడిమామిడి 450 ఎకరాలలో అనిపుల్లల కలప, తదితర మృదువైన కలప జాతులను పెంచటం జరిగిందని అయిన తెలిపారు.

ఇంతవరకు ఉపయోగంలోకి రానటువంటి మారుమూల అడవులను వినియోగంలోకి తెచ్చే ఉద్దేశంతో, ఏజెన్సీ ప్రాంతాలలోను, నల్లమల, తదితర అటవీ ప్రాంతాలలోను 450 మైళ్ళ పొడవున రోడ్లువేసి రాకపోకల సౌకర్యాలు అభివృద్ధి పరచబడ్డాయి.

నిర్మల్, హైదరాబాదుడివిజన్లలో ప్రయోగాత్మకంగా లక్క సాగు ప్రారంభించబడి సుమారు నలభై మణుగుల ఉత్పత్తి సాధించబడినది.

కర్నూలు జిల్లా నలమల అడవుల్లోని చెంచులు, ఏజెన్సీ ప్రాంతాల్లోని కోయ, కొండదొర, గొండజాతులు, నెల్లూరు జిల్లా, శ్రీ హరికోట ద్వీపంలోని యానాది జాతులు వీరి సంక్షేమాభివృద్ధుల కోసం పథకాలు అమలు పరచబడుతున్నాయి. చెంచులకు వైద్య సహాయం, విద్యా వసతులు కల్పించ బడ్డాయి. ఎద్దులు వ్యవసాయం పరికరాలు కొనుక్కోవడానికి అప్పులుకూడా ఇవ్వబడ్డాయి

రెండోరకం కలపల వినియోగాన్ని ఎక్కువచేసి, టేకు, తదితర విలువైన కలపలను రక్షణ పదపల తయారీ, ఇతర ముఖ్యమైన నిర్మాణావసరాల కోసం వినియోగింప జేసేటందుకు గాను రంపం మిల్లు, సీజను చేసే అవం ట్రీట్‌మెంటు పాంటు, కలప పరిశ్రమ - ఇవన్నీ ఒకేచోట ఉండే కేంద్రం రాజమండ్రిలో స్థాపించబడుతున్నది.

తృతీయ ప్రణాళికా పథకాలు

మూడవ ప్రణాళికలో అటవీ రంగంపై పెట్టుబడి 160 లక్షల రూపాయలు మూడవ ప్రణాళికలో, రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించబడ్డ కార్యక్రమాలను శీఘ్రతరంగా కొనసాగించటంతోపాటు 11.500 ఎకరాలలో టేకు, 19 760 ఎకరాలలో అర్థికంగా లాభదాయకమైన యూకలిప్టస్ నర్సి, అగిసుల్లల కలప రెడ్ శాండర్స్ మొదలైన జాతులను పెంచటం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

మూడవ ప్రణాళికలో వనరుల పరిశోధనకు, పునర్వ్యవస్థీకరణకు. శిక్షణ సౌకర్యాలకు, కార్మికుల వసతులకు అడవుల పెంపకానికి కొత్త పథకాలు రూపొందించ బడ్డాయి

మూడో ప్రణాళిక క్రింద 1961-62 లో 2 800 ఎకరాలలో టేకును 1.700 ఎకరాలలో అశోక ఇతర జాతులను పెంచాలని ఉద్దేశించబడింది

అటవీ పరిశోధనపై కూడ ప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రమంతటా అయ క్షేత్ర పరిశోధన కేంద్రాలు ఉన్నాయి. మూడవ ప్రణాళికా కాలంలో అడవుల పెంపకం భూసార రక్షణ ప్రదర్శన కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని సంకల్పించబడింది.

అటవీ సంపదలో క్రమంగా స్వయం సమృద్ధి సాధించటమే పైన వివరించిన విధానం యొక్క ఆత్మ మని, అడవుల పెంపకం దీర్ఘకాలికోద్యమ మని దాన్ని నిర్వహించడం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యపడుతుంది. అడవులపై చేస్తున్న ఖర్చుకు తగిన వ్యతిఫలం లభించాలంటే పథకాలను, కార్యక్రమాలను అమలు జరపటానికి తద్వారా వ్యగతితో అడవులవల్ల రాదిడిని వృద్ధిచెయ్యటానికి నిధులు అవసరమవుతాయని ఆయన అన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికా పథకానికిగాను మత్స్యశాఖకు కేటాయించబడిన 115 లక్షల మొత్తంలో నుంచి 16 42 లక్షల రూపాయలు మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరం కార్యక్రమానికిగాను ప్రత్యేకించ బడ్డాయని ఆయన అన్నారు. ఇందులో 12 41 లక్షలు ఆంధ్ర ప్రాంతానికి. 4 01 లక్షలు తెలంగాణా ప్రాంతానికి కేటాయించబడినాయి. 16 42 లక్షలలోను 8 03 లక్షలు మిగిలిపోయిన పథకాల క్రింద ఖర్చులకుగాను ప్రత్యేకించబడ్డాయి 8 39 లక్షలమొత్తం మూడవ పంచవర్ష ప్రణాళిక క్రొత్త పథకాలకు గాను వినియోగించబడుతున్నవి

మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన క్రొత్త పథకాలలో ప్రజల వాడుకకు గాను పార్కు లివర్ నూనెను తయారు చేయడం కోసం 75 000 వ్యయంతో పార్కులివరు ఫ్యాక్టరీనినిర్మించాలని ప్రతిపాదింపబడింది. పుష్టికరమైన ఆహార సరఫరాకు సంబంధించిన పథకాన్ని మరో 8 బ్లాకులలో అమలు పరచడం కోసం 97 000 రూపాయలు కేటాయించ బడినాయి గర్భిణీ స్త్రీలకు పాఠశాలలకు వెళ్ళేపిల్లలకు చేపలను ఉచితంగా పంపకం చేసేందుకు ఈ పథకం ఉద్దేశించ బడింది. ఈ దేశంలో లభ్యంకాని కొన్ని పరికరాలను ఇందుకు గాను అంతర్జాతీయ శిశు సంక్షేమ సంస్థవారు ఇచ్చారు. పెద్దలకు తగ్గింపు ధరలకు పంపకం చేసేటందుకుగాను, మత్స్య పరిశ్రమ పరికరాలను సరఫరా చేయడం కోసం 1 38 లక్షల మొత్తం ప్రత్యేకించ బడింది. ఈ దేశంలో లభ్యంకాని సింథటిక్ నూనెను దిగుమతిచేసి తగ్గింపు ధరలకు పెద్దవారికి పంపకం చేయబడుతుంది. శిక్షణ పొందిన పెద్దవారు రాష్ట్ర తీరప్రాంతాలోని సముద్రంలో చేపలు దొరికే తావులను వినియోగంలోనికి తెచ్చి చేపల ఉత్పత్తిని ఎక్కువ చేసేటందుకు వీలు కలిగించే నిమిత్తం యంత్రాలమర్చబడిన పడవలు నిర్మించి వారికి పంపకం చేయుటకు గాను 2 50 లక్షల మొత్తం ప్రత్యేకించ బడింది. హైదరాబాదు నగరం త్వరితగతిని విశోద పర్యటనా కేంద్రంగా రూపొందుతున్నది. ఇక్కడ మత్స్య ప్రదర్శనశాల గాని లేబరేటరీగాని లేవు. ఇందువల్ల జూలాజికల్ గార్డెన్సులో అక్వేరియంను లేబరేటరీని ఏర్పాటు చేయుటకోసం 1.61లక్షల మొత్తంప్రత్యేకించబడింది.

మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో 4 500 టన్నుల చేపల ఉత్పత్తిని సాధించేటందుకు ఉద్దేశించ బడింది.

నేడే చూడండి! నేడే చూడండి!!
తన తండ్రి మరణానికి కారణమైన శత్రువును తన ప్రియురాలితండ్రి గాయనివదిలివేయడమా? లేక శిక్షించడమా?

ప్యారగాన్ పిక్చర్స్‌వారి
తల్లి ఇచ్చిన ఆజ్ఞ
కమల్ ★ ప్యారడైజ్
హైదరాబాద్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30
—నవయుగ రిలీజ్—

శుక్రవారం, మార్చి 24వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!
ఉత్తమ చిత్రాలను ప్రేక్షకులకు ఎలప్పుడూ అందించే హెూమీవాడియాసుంచి మరొక అత్యుత్తమ కానుక .....
బసంత్-వాడియా బ్రదర్స్‌వారి
★ జబక్ ★
(పూర్తి గేవాకలర్ చిత్రం)
నిర్మాత, దర్శకుడు: హెూమీ వాడియా
శ్యామా, మహిపాల్, [illegible] అచలా, సామర్థ్య
దిగువ థియేటరులో హిందీ చిత్రం ప్రదర్శితమవుతుంది
అశోక్
హైదరాబాద్
శుక్ర,శని, ఆదివారాలలో 4 ఆటలు 11-30, 3-15, 6 30, 9.30
దిగువ థియేటరులో తెలుగుచిత్రం ప్రదర్శితమవుతుంది
మనోహర్
సికిందరాబాద్
శుక్ర, శని, ఆదివారాలలో 3 ఆటలు: 3-15, 6-30, 9-30
—చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్—

పజయవాడలో మరికొన్ని పోలియో కేసులు

విజయవాడ, మార్చి 20

మురికిపేటలలో ప్రత్యేకించి క